RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:43 SATURDAY,JULY 11,2026 PAGES:12 COST: 5 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :43 శనివారం, జూలై 11, 2026, పేజీలు -12 వెల :5/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## వాహనదారులకు గుడ్‌న్యూస్..

### ఇక ట్రాఫిక్‌లో వెయిట్ చేయాల్సిన పనిలేదు..



తెలంగాణ పత్రిక ప్రతినిధి: హైదరాబాద్ ట్రాఫిక్ నిర్వహణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ట్రాఫిక్ వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు ప్రభుత్వం రూ.77.31 కోట్లతో కొత్త ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. GHMC ఆధ్వర్యంలో టెండర్ల ద్వారా త్వరలోనే ఈ పనులు ప్రారంభం కానున్నాయి. ఆధునిక ట్రాఫిక్ వ్యవస్థతో రద్దీని తగ్గించి, వాహనాల కదలికలను సులభతరం చేయడమే లక్ష్యమని ప్రభుత్వం పేర్కొంది. హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణను మిగతా2లో

## ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్..

### 170 ఫుట్‌బాల్ మైదానాలంత పెద్దది! ఎక్కడో తెలుసా..?



తెలంగాణ పత్రిక ప్రతినిధి: ఒక పెద్ద వంతెన, ఆకాశహర్మ్యం లేదా అత్యాధునిక రైల్వే స్టేషన్ నిర్మించాల్సి వచ్చినప్పుడల్లా, ప్రభుత్వ అనుమతులు, కాగితపు పనులు, బడ్జెట్ సమస్యలకే సంవత్సరాల సమయం పడుతుంది. అనేక దేశాలలో, ఒక సాధారణ రహదారి లేదా ఒక చిన్న స్టేషన్ నిర్మించడానికి కూడా ఒక దశాబ్దం పట్టవచ్చు. కానీ, చైనా విషయానికి వస్తే, దాని వేగం, అద్భుతమైన ఇంజనీరింగ్ ఘనతలు యావత్ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తాయి. మిగతా2లో



## రైతు భరోసా నిధులు విడుదల

తెలంగాణ పత్రిక : రైతు భరోసా తుది విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అన్నదాతల నిధులు విడుదల చేసేందుకు బటన్ నొక్కారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ మిగతా2లో

# 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు



- 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని సీఎం జోస్యం
- అప్పటికీ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు పెరుగుతాయని వెల్లడి
- పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 25కు పెరుగుతాయని వివరణ
- జరగబోయే కురుక్షేత్రంలో గెలిచేది మేమే బీఆర్ఎస్‌కు సవాల్
- కన్నెపల్లి పంప్‌హౌస్‌లు ఆన్ చేస్తే గ్రామాలు కొట్టుకుపోతాయని వెల్లడి


2



## మహిళా ఆర్థిక సాధికారతే లక్ష్యం

తెలంగాణ పత్రిక ప్రతినిధి: ప్రజా ప్రభుత్వం మహిళా సంక్షేమానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తూ, వారిని ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోంది. మహిళా స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను పునరుద్ధరించి, బ్యాంకుల అనుసంధానం ద్వారా ఇప్పటికే 67 వేల కోట్ల రూపాయలకు పైగా రుణాలు అందించినట్లు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం తీసుకుంటున్న కీలక నిర్ణయాలు: రుణ పరిమితి పెంపు వడ్డీలేని రుణాల పరిమితిని మిగతా2లో

## ఆయిల్ ఫామ్ సాగు పెంచే గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు



- రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి

- హుస్నాబాద్‌ను వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం
- ఎటిసీలతో యువతకు ఉజ్వల భవిష్యత్..... రూ.45.15 కోట్లతో హుస్నాబాద్ లో ఎటిసీకి భూమిపూజ
- టామ్ కాం ద్వారా విదేశాల్లో లక్షల జీతాలతో ఉద్యోగాలు నైపుణ్యాలు సాధించి యువత ఉద్యోగాలు సాధించాలి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజక వర్గంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, 12లో

## ఈ20 పెట్రోల్ వాడితే వెహికల్ మైలేజ్ తగ్గుతుందా..?

### ఫైనల్‌గా అసలు విషయం చెప్పిన కేంద్రం..




తెలంగాణ పత్రిక ప్రతినిధి

ఈ20 పెట్రోల్‌పై జరుగుతున్న ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం గత కొంతకాలంగా క్లారిటీ ఇస్తూ వస్తోంది. ఈ ఇంధనంపై అనే ప్రచార్షలు జరుగుతున్నాయి. ఈ ఇంధన వాడితే వెహికల్ మైలేజ్ తగ్గుతుందని వార్తలు వస్తున్నాయి. దీనిపై కేంద్ర ప్రభుత్వం తాజాగా అధికారికంగా స్పందించిందిఇథనాల్ కలిపిన ఈ20 పెట్రోల్ మిగతా2లో

## అన్నదాతకు అండగా ప్రజా ప్రభుత్వం



### రికార్డు స్థాయిలో పంటల దిగుబడి

తెలంగాణ పత్రిక ప్రతినిధి: రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అగ్రపథాన నిలుపుతోంది. గత ముప్పై నెలల కాలంలో రైతు భరోసా కింద సుమారు ముప్పై ఆరు వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మిగతా2లో



2

## నా నోరు మూయించాలంటే.. నన్ను చంపాలి

అభిషేక్, మహువా, కల్యాణ్ బెనర్జీలను లక్ష్యంగా చేసుకున్నారని మమత ఆరోపణ -2026 బెంగాల్ ఎన్నికల్లో బీజేపీ ఓట్లను దోచుకుని అధికారంలోకి వచ్చిందని విమర్శ

## పేదల ఆరోగ్యంతో ఆడుకుంటే ఊరుకోం



2

- వీణవంక మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కౌశిక్ రెడ్డి ఆకస్మిక తనిఖీలు
- అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆసుపత్రి దారుణంగా తయారయిందని మండిపాటు
- సగం మంది సిబ్బంది డిప్యుటేషన్ పై వేరే ప్రాంతాల్లో పని చేస్తున్నారన్న ఎమ్మెల్యే



- భూభారతి'తో సరికొత్త భూ విప్లవం..
- ముల్లుగూడ్ రైతులకు సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి చేతుల మీదుగా రికార్డుల పంపిణీ..
- రెండేళ్లలోనే 71 వేల ఉద్యోగాల భర్తీ.. త్వరలోనే మరో 20 వేల నోటిఫికేషన్లు
- మహిళా సంఘాలకు సున్నా వడ్డీకే రూ.63 వేల కోట్లు.. ప్రతిపక్షాల అబద్ధాల ప్రచారాలపై మంత్రి పొంగులేటి ఫైర్..

## రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్‌తో కూడిన 'భూదార్'

తెలంగాణ పత్రిక ప్రతినిధి: చింతకాని "భూభారతి కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో భూ రికార్డుల ప్రక్షాళనకు శ్రీకారం చుట్టాం. రాబోయే రెండేళ్లలో రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి భూమినీ సర్వే చేసి, సాగులో ఉన్న ప్రతి రైతుకు మ్యాప్‌తో కూడిన 'భూదార్' కార్డును అందజేస్తాం" అని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. చింతకాని మండలం జగన్నాథపురం వద్ద రాష్ట్ర రైతాంగానికి రూ.9 వేల కోట్ల 'రైతు భరోసా' నిధులను జమ చేసిన సందర్భంగా నిర్వహించిన చారిత్రాత్మక 'రైతు ఆశీర్వాద సభ'లో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ మిగతా2లో

# 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు

2028 డిసెంబర్‌లో ఎన్నికలు జరగవని, నియోజకవర్గాల పునర్విభజన అనంతరం 2029 జూన్‌లో ఎన్నికలు జరుగుతాయని సీఎం రేవంత్ జోస్యం చెప్పారు. అప్పటికీ అసెంబ్లీ స్థానాలు 119 నుంచి 182కు, పార్లమెంట్ స్థానాలు 17 నుంచి 25కు పెరుగుతాయని అన్నారు. 182 స్థానాల్లో కనీసం 117 స్థానాల్లో కాంగ్రెస్ గెలిచి రెండోసారి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ 65 సీట్లు గెలుస్తుందని తాము ముందే చెప్పి చేసి చూపించామని గుర్తు చేశారు. ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో నిర్వహించిన రైతు ఆశీర్వాద సభలో శుక్రవారం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'కేసీఆర్ ఇంట్లో ఒకరంటే ఒకరికి పడదు. కల్వకుంట్ల కౌరవ కుటుంబాన్ని పాతాళానికి తొక్కుతాం. పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌లో బంధించాం. కాచుకో చంద్రశేఖర్ రావు.. జరగబోయే కురుక్షేత్రంలో గెలిచేది మేమే" అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్‌ను మళ్లీ మొలకెత్తనివ్వబోమని ప్రజలు సంకల్పించారని, పదేళ్ల రాక్షస పాలనకు ఇప్పటికే ముగింపు పలికారన్నారు. మరోవైపు బీఆర్ఎస్‌లో ఉంటారో లేదో హరీశ్ రావే చెప్పాలి అన్నారు. బీజేపీతో మంతనాలు జరపడం లేదా అని ప్రశ్నించారు. రైతు ఆశీర్వాద సభలో భాగంగా 1.44 లక్షల మంది రైతులకు రూ.1,009 కోట్ల రైతు భరోసా నిధులను సీఎం విడుదల చేశారు. కన్నెపల్లి పంప్‌హౌస్‌లను ప్రారంభించాలని బీఆర్ఎస్ నేతలు చేస్తున్న డిమాండ్‌ను ఆయన తప్పుబట్టారు. అలా చేస్తే భద్రాచలం రామాలయం సహా 44 గ్రామాలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉందన్నారు. ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పేటెంట్ అని పేర్కొన్న రేవంత్.. "ఇప్పుడు వైర్లు పట్టుకుంటే కాలి బూడిదైపోతారు" అని వ్యాఖ్యానించారు.

# రైతు భరోసా నిధులు విడుదల

రైతు భరోసా తుది విడత నిధులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఖమ్మంలో జరిగిన రైతు ఆశీర్వాద సభలో పాల్గొన్న రేవంత్ రెడ్డి.. అన్నదాతల నిధులు విడుదల చేసేందుకు బటన్ నొక్కారు. అనంతరం భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా తెలంగాణలో పదేళ్లపాటు బీఆర్ఎస్ రాక్షస పాలన సాగిందని సీఎం రేవంత్ అన్నారు. వారి పాలనలో రైతులకు బేడీలు వేశారని మండిపడ్డారు. దీంతో ఖమ్మం జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ అనేది లేకుండా ప్రజలు చేశారని ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. 'ఖమ్మం జిల్లాలో 2023లో ఓ అద్భుతం జరిగింది. బీఆర్ఎస్‌ను కాదని కాంగ్రెస్‌లోకి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వచ్చారు. దీంతో ఆనాడు కాంగ్రెస్‌లోకి ఉప్పెనలా జనం వచ్చారు. కారు పార్టీని ప్రజలు ఇక్కడ మళ్లీ మొలకెత్తనీయకుండా చేశారు. 2023 ఎన్నికల్లో బీఆర్ఎస్ డబ్బు మూటలను కాంగ్రెస్ తట్టుకోలేదని కొందరు అన్నారు. అయితే, 65 సీట్లలో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని చెప్పి మరీ గెలిచి చూపించాం. పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఆ పార్టీకి గుండు సున్నా వచ్చేలా చేశాం. 2023 ప్రభుత్వ ఏర్పాటు నుంచి ఏ ఎన్నికలైనా కాంగ్రెస్‌దే గెలుపు. 2028 డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగవు. తెలంగాణలో 2029 జూన్‌లోనే అసెంబ్లీ ఎన్నికలు వస్తాయి. 2029లో జరిగే కురుక్షేత్రంలో మళ్లీ గెలిచేది కాంగ్రెస్సే. పార్లమెంట్ సీట్లు 26, అసెంబ్లీవి 182కి పెరుగుతాయి. 182లో 117 సీట్లు గెలిచి రెండోసారి ప్రజాపాలన వస్తుంది. భద్రాచల రాముడిపై ఆన.. ఇది కాంగ్రెస్ కార్యకర్తల ప్రతిన. కల్వకుంట్ల కౌరవ కుటుంబాన్ని పాతాళానికి తొక్కుతాం. పాపాల భైరవుడిని ఫామ్‌హౌస్‌లో బంధించాం. ఆ పాపాల భైరవుడికి ఇకపై విముక్తి లేదు. ఆనాడు వరి వేస్తే.. ఉరి వేసినట్లే అని కేసీఆర్ అన్నారు. కానీ మేం వ్యవసాయం దండగ కాదు.. పండుగ అన్నాం. పేదలకు సన్నబియ్యం, వడ్లకు బోనస్ అందిస్తున్నాం. అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేశాం. ప్రతి సందర్భంలోనూ వారిని ఆదుకుంటూ వస్తున్నాం. రైతు కళ్లల్లో ఆనందమే మాకు ఆశీర్వాదం. కల్వకుంట్ల కుటుంబంలో ఒకరంటే ఒకరికి నమ్మకం లేదు. కుళ్లు, కుతంత్రాలు, కుట్రలతో బయటకు వస్తున్నారు. అధికారం పోయిందనే అక్కసుతోనే ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తున్నారు.

# మహిళా ఆర్థిక సాధికారతే లక్ష్యం

పరిమితి పెంపు వడ్డీలేని రుణాల పరిమితిని 5 లక్షల రూపాయల నుంచి 10 లక్షల రూపాయలకు పెంచింది. మహాలక్ష్మి పథకం మహిళల ప్రయాణ కష్టాలను తొలగిస్తూ, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. ఉపాధి అవకాశాలు పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు, సౌర విద్యుత్ ప్రాజెక్టులు మరియు ఆర్టీసీ బస్సుల నిర్వహణ వంటి రంగాల్లో మహిళలకు భాగస్వామ్యం కల్పిస్తూ, వారికి ఉపాధి మార్గాలను సుగమం చేస్తోంది. మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలనే సంకల్పంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని ఉపముఖ్యమంత్రి పేర్కొన్నారు.

## అన్నదాతకు అండగా ప్రజా ప్రభుత్వం

రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని అగ్రపథాన నిలుపుతోంది. గత ముప్పై నెలల కాలంలో రైతు భరోసా కింద సుమారు ముప్పై ఆరు వేల కోట్ల రూపాయలను నేరుగా రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ప్రభుత్వ చొరవతో వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులు: నేరుగా ఆర్థిక సాయం రైతు రుణమాఫీ, పెట్టుబడి సాయం మరియు పంటల కొనుగోలుకు వేల కోట్ల రూపాయలను ఖర్చు చేస్తూ ప్రభుత్వం అన్నదాతకు కొండంత అండగా నిలుస్తోంది. రికార్డు ధాన్యం ఉత్పత్తి రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాల ఫలితంగా ఈ ఏడాది తెలంగాణలో రెండు కోట్ల ఎనభై మూడు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి కావడం వ్యవసాయ రంగం సాధించిన గొప్ప విజయానికి నిదర్శనం. బలమైన భవిష్యత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో, వ్యవసాయాన్ని మరింత లాభసాటిగా మార్చేందుకు, రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరిచేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మంత్రి స్పష్టం చేశారు. రైతు శ్రేయస్సు కోసం తీసుకుంటున్న ఈ చర్యలు, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తున్న రైతాంగానికి మరింత భరోసానిస్తున్నాయి.

## పేదల ఆరోగ్యంతో ఆడుకుంటే ఊరుకోం

ప్రభుత్వ వైద్యంపై ఆధారపడే పేద ప్రజల ఆరోగ్యం పట్ల అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హెచ్చరించారు. వీణవంక మండలం చల్లూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేవని, సిబ్బంది కొరతతో వైద్యం అందడం లేదని స్థానికుల నుంచి ఫిర్యాదులు వచ్చియని ఆయన తెలిపారు. స్థానిక నాయకులతో కలిసి ఈరోజు ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కౌశిక్ రెడ్డి... ఆసుపత్రిలోని ఓపీ రిజిస్టర్, మందుల కౌంటర్, ల్యాబ్‌లను స్వయంగా పరిశీలించి, అక్కడ అందుతున్న సేవలపై వైద్యాధికారి డాక్టర్ సంతోష్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒకప్పుడు ప్రసవాల విభాగంలో విశేష ప్రతిభ కనబరిచి, ఏకంగా మూడు సార్లు ప్రతిష్ఠాత్మక అవార్డులు సాధించిన చల్లూరు పీహెచ్‌సీ... నేడు అధికారుల నిర్లక్ష్యం వల్ల అధ్వాన్నంగా తయారయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆసుపత్రికి మొత్తం 12 మంది సిబ్బంది మంజూరై ఉన్నప్పటికీ, అందులో సగం మంది డిప్యుటేషన్‌పై వేరే ప్రాంతాల్లో విధులు నిర్వహిస్తున్నారని మండిపడ్డారు. ఇక్కడ కేవలం ఒక్క డాక్టర్, అరకొర సిబ్బందితో నెట్టుకురావడం వల్ల పేదలకు పూర్తిస్థాయి వైద్యం అందడం లేదన్నారు. ఆసుపత్రి నుంచే జిల్లా వైద్యాధికారి వెంకటరమణతో కౌశిక్ రెడ్డి ఫోన్ లో మాట్లాడారు. డిప్యుటేషన్‌పై వెళ్లిన సిబ్బందిని తక్షణమే వెనక్కి రప్పించి, చల్లూరు పీహెచ్‌సీలో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. వచ్చే వారం రోజుల్లో తాను మళ్లీ ఈ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శిస్తానని... ఆలోగా ఆసుపత్రి నిర్వహణ, సిబ్బంది హాజరు, పరిశుభ్రతతో పాటు రోగులకు అందించే వైద్య సేవల్లో స్పష్టమైన మార్పు రావాలని అధికారులకు గడువు విధించారు. విధుల్లో అలసత్వాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు.

## నా నోరు మూయించాలంటే.. నన్ను చంపాలి

పశ్చిమ బెంగాల్‌లో టీఎంసీ ఎదుర్కొంటున్న అంతర్గత సంక్షోభం మధ్య ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. తన నోరు మూయించాలంటే తనను చంపాల్సిందేనని వ్యాఖ్యానించారు. పార్టీ నేతలను భయపెట్టేందుకు, వేధించేందుకు బీజేపీ అన్ని ప్రయత్నాలు చేస్తోందని ఆరోపించారు. వీడియో సందేశం ద్వారా మాట్లాడిన మమతా బెనర్జీ.. టీఎంసీని వీడి బీజేపీలో చేరని వారికి శుభాకాంక్షలు తెలిపారు. తనపై, పార్టీపై ఒత్తిడి తెచ్చేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని ఆరోపిస్తూ.. "నన్ను మౌనంగా చేయాలంటే నన్ను చంపాల్సిందే. అందుకోసం కూడా మీరు ఎలాంటి ప్రయత్నాలు చేయకుండా వదల్లేదు" అని వ్యాఖ్యానించారు. లోక్‌సభ సభ్యులు అభిషేక్ బెనర్జీ, మహువా మొయిత్రా, కల్యాణ్ బెనర్జీలతో పాటు తన ఇంటిని కూడా లక్ష్యంగా చేసుకున్నారని మమత ఆరోపించారు. తమ పార్టీ నాయకులను నిరంతరం వేధిస్తున్నారని విమర్శించారు. 2026 పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ అక్రమాలకు పాల్పడి అధికారంలోకి వచ్చిందని మమత ఆరోపించారు. ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (సర్) ప్రక్రియను దుర్వినియోగం చేసి, కేంద్ర బలగాల సహాయంతో కౌంటింగ్ కేంద్రాలను స్వాధీనం చేసుకుని ఎన్నికలను ప్రభావితం చేసిందని విమర్శించారు. దీనికి సంబంధించిన ఆధారాలు తమ వద్ద కూడా ఉన్నాయని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘోర పరాజయం అనంతరం ఆ పార్టీలో సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చిన విషయం తెలిసిందే. పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు పార్టీని వీడగా, కొందరు పార్టీ నాయకత్వం, ముఖ్యంగా అభిషేక్ బెనర్జీపై విమర్శలు చేశారు. పార్టీలో అవినీతి పెరిగిందని కూడా ఆరోపించారు. మరోవైపు టీఎంసీకి రాజీనామా చేసిన రాజ్యసభ సభ్యులు సుఖేందు శేఖర్ రాయ్, సుష్మితా దేవ్, ప్రకాశ్ చిక్ బరైక్ గురువారం బీజేపీలో చేరారు. అనంతరం జులై 24న జరగనున్న రాజ్యసభ ఉప ఎన్నికలకు బీజేపీ వారిని అభ్యర్థులుగా ప్రకటించింది.

# వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఇక ట్రాఫిక్‌లో వెయిట్ చేయాల్సిన పనిలేదు..

హైదరాబాద్‌లో ట్రాఫిక్ నిర్వహణను మరింత సమర్థవంతంగా మార్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నగరంలోని ట్రాఫిక్ సిగ్నళ్ల నిర్వహణ, కొత్త సిగ్నళ్ల ఏర్పాటు కోసం రూ.77.31 కోట్ల నిధులను మంజూరు చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ప్రతిపాదనలకు ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు జారీ చేసింది ఈ నిధులతో నగరవ్యాప్తంగా ఉన్న 404 ట్రాఫిక్ సిగ్నళ్ల నిర్వహణతో పాటు కొత్త సిగ్నళ్ల సరఫరా, ఏర్పాటు, టెస్టింగ్, కమిషనింగ్ పనులు చేపట్టనున్నారు. మొత్తం పనులను ఈ-ప్రొక్యూర్‌మెంట్ విధానంలో టెండర్ల ద్వారా పారదర్శకంగా కేటాయించనున్నారు. సాంకేతిక, ఆర్థిక ప్రమాణాలను పరిగణనలోకి తీసుకుని అర్హత కలిగిన సంస్థను ఎంపిక చేయనున్నట్లు ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్తగా కుదిరే ఒప్పందం మూడేళ్ల పాటు అమల్లో ఉంటుంది. ప్రస్తుతం ట్రాఫిక్ సిగ్నళ్ల నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తున్న ఐబీఐ గ్రూప్ (1) ప్రైవేట్ లిమిటెడ్తో ఉన్న ఒప్పందం ఈ నెల జూలై 29తో ముగియనుంది. దీంతో కొత్త సంస్థ ఎంపిక కోసం వెంటనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించాలని ప్రభుత్వం జీహెచ్ఎంసీకి ఆదేశాలు జారీ చేసింది. నగరంలో వాహనాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ నిర్వహణను మరింత ఆధునికంగా తీర్చిదిద్దడమే ఈ నిర్ణయం వెనుకకొత్త సిగ్నళ్లు, మెరుగైన నిర్వహణతో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు జంక్షన్ల వద్ద వాహనాల కదలికలు మరింత సులభతరం అవుతాయని భావిస్తున్నారు. టెండర్ల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా జరిగేలా ప్రభుత్వం ప్రత్యేక మార్గదర్శకాలు జారీ చేసింది. సాంకేతిక సామర్థ్యం, ఆర్థిక అర్హత, సేవల నాణ్యత ఆధారంగా తుది సంస్థను ఎంపిక చేసి, నగర ట్రాఫిక్ సిగ్నల్ వ్యవస్థను మరింత సమర్థవంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

# ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్..170 ఫుట్‌బాల్ మైదానాలంత పెద్దది! ఎక్కడో తెలుసా..?

ఒక్కసారి ఊహించండి, ఎత్తైన పర్వతాలు, ఎటు చూసినా కొండచరియలతో నిండివుండి.. నిలబడటానికి కూడా చదునైన ఉపరితలం లేని ఒక ప్రాంతంలో ఏదైనా నిర్మాణం చేపట్టాలంటే ఎంత కష్టమో..కానీ, అలాంటి ప్రదేశంలో ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌ను నిర్మించడానికి చైనా పేలుడు పదార్థాలతో ఏకంగా ఒక పర్వతాన్నే పేల్చివేసింది! ఇది ఏదో సైన్స్ ఫిక్షన్ సినిమాలోని అద్భుతమైన సెట్‌లా అనిపించవచ్చు. కానీ, చైనా దానిని నిజం చేసింది. ఈ మెగాప్రాజెక్టును చూసి, ఒక దేశం భూభాగాన్ని ఇంత వేగంగా ఎలా మార్చగలదో అని అమెరికా, యూరప్‌లోని అత్యంత ప్రముఖ వాస్తుశిల్పులు సైతం ఆశ్చర్యపోతున్నారు. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, మెగా ప్రాజెక్టుల నిర్మాణంలో చైనా వేగం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తాజాగా, చైనా నైరుతి ప్రాంతంలోని ప్రముఖ పర్వత నగరమైన చోంగ్‌కింగ్‌లో చోంగ్‌కింగ్ ఈస్ట్ రైల్వే స్టేషన్ పేరుతో ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌ను నిర్మించి సరికొత్త రికార్డు సృష్టించింది. ఈ ప్రాజెక్ట్ దాని భారీ పరిమాణంతోనే కాకుండా, నిర్మించిన వేగంతోనూ ప్రపంచాన్ని ఆశ్చర్యపరుస్తోంది170 ఫుట్‌బాల్ మైదానాల పరిమాణం -- కొండపై నిర్మాణం: సాధారణంగా ఇంత పెద్ద ప్రాజెక్టులను మైదాన ప్రాంతాలలో నిర్మిస్తారు. కానీ, చోంగ్‌కింగ్ నగరం కొండలు, లోయలతో కూడి ఉండటం వల్ల ఇంజనీర్లు ఒక పెద్ద కొండను తొలిచి, చదును చేసి ఈ స్టేషన్‌ను నిర్మించాల్సి వచ్చింది. ఈ స్టేషన్ మొత్తం నిర్మాణ విస్తీర్ణం సుమారు 1.22 మిలియన్ చదరపు మీటర్లు. ఇది ఎంత పెద్దదంటే, దాదాపు 170 అంతర్జాతీయ ఫుట్‌బాల్ మైదానాలు ఇందులో సులభంగా కలిసిపోతాయి. న్యూయార్క్‌లోని ప్రసిద్ధ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్ కంటే ఇది ఐదు రెట్లు పెద్దది. కేవలం 38 నెలల్లో.. రోబోల సైన్యంతో నిర్మాణం: ఇంతటి భారీ మెగా ప్రాజెక్టును పూర్తి చేయడానికి సాధారణంగా దశాబ్ద కాలం పడుతుంది. కానీ, చైనా దీనిని కేవలం 38 నెలల రికార్డు సమయంలోనే పూర్తి చేసింది. దీని వెనుక వేలాది మంది కార్మికులతో పాటు అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), 5+ నెట్‌వర్క్, రోబోల సైన్యం రాత్రింబగళ్లు పనిచేసింది. 800 కేజీల బరువున్న గ్లాస్ ప్యానెళ్లను అమర్చే రోబోలు, లేజర్ సహాయంతో సిమెంట్‌ను సమానంగా చేసే రోబోలు, వెల్డింగ్ రోబోలను ఈ నిర్మాణంలో విస్తృతంగా ఉపయోగించారు.?

# ఈ20 పెట్రోల్ వాడితే వెహికల్ మైలేజ్ తగ్గుతుందా..?

ఈ20 పెట్రోల్ గురించి దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ రకం పెట్రోల్ వాహనాల్లో ఉపయోగించడం వల్ల వెహికల్ మైలేస్ తగ్గుతుందనే వాదనలు ఎప్పటినుంచో వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వం పదే పదే వార్తలను ఖండిస్తూ వస్తోండగా.. తాజాగా అంగీకరించింది. ఈ పెట్రోల్ వాడటం వల్ల వాహనం మైలేజ్ తగ్గే అవకాశం ఉందని అంగీకరించింది. పెట్రోల్‌లో 20 శాతం ఇథనాల్ కలపడం వల్ల వెహికల్ మైలేజీ 3 నుంచి 5 శాతం తగ్గే అవకాశం ఉందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. అయితే ఈ20 పెట్రోల్ వల్ల మైలేజ్ తగ్గుతున్నప్పటికీ.. దీని వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయని తెలిపింది. పర్యావరణానికి మేలు చేకూరడమే కాకుండా కాలుష్యం భారీగా తగ్గుతుందని పేర్కొంది ఈ20 పెట్రోల్ వాడటం వల్ల వెహిలక్ ఇంజిన్ పనితీరు మెరుగుపడటమే కాకుండా పికప్ పెరుగుతుందని కేంద్రం వెల్లడించింది. ఈ20 పెట్రోల్ ప్రవేశపెట్టడంపై తాము ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోలేదని, అన్ని పరీక్షలు, పరిశోధనల తర్వాతే ప్రారంభించినట్లు తెలిపింది. 2001 నుంచే దీనిపై పరిశోధనలు, పరీక్షలు జరుగుతున్నాయని, అందరి అభిప్రాయాలు తీసుకున్న తర్వాతనే అందుబాటులోకి తీసుకొచ్చినట్లు స్పష్టం చేసింది. బయోఫ్యూయల్ విధానం వల్ల దేశంలో ఇంధన భద్రత పెరుగుతుందని, ముడి చమురును విదేశాల నుంచి దిగుమతి చేసుకోవడం తగ్గుతుందని పేర్కొంది. ఈ20 ఇంధనానికి అధిక ఆక్టేన్ రేటింగ్ ఉందని, మిశ్రమం లేని ఇంధనంతో పోలిస్తే ఇది వాహన. ఉద్గార సంబంధితంగా అనేక ఇతర ప్రయోజనాలను అందిస్తుందదంది. ముడి చమురు ధరలు బ్యారెల్‌కు సుమారు 70 డాలర్లకు పడిపోయినప్పుడు.. స్వచ్ఛమైన పెట్రోల్‌తో పోలిస్తే ఙు20 ఇంధనాన్ని ఉత్పత్తి చేయడం ఖరీదు అవుతుందంది."మైలేజ్ అనేది ఒక కొలమానం మాత్రమే. ఙు20 పెట్రోల్ వల్ల గణనీయంగా అధిక ఆక్టేన్ రేటింగ్, ఉన్నతమైన యాంటీ నాక్ లక్షణాలు, వేగవంతమైన దహనం, మెరుగైన పికప్, సున్నితమైన త్వరణం, స్వచ్ఛమైన ఇంజిన్ పనితీరు లభిస్తుంది. ఇది అతి తక్కువ కణ ఉద్గారాలను విడుదల చేస్తుంది. అలాగే దాని జీవితకాల కార్బన్ ఉద్గారాలను సుమారు 4 శాతం వరకు గణనీయంగా తగ్గిస్తుంది.

# రెండేళ్లలో ప్రతి రైతుకూ మ్యాప్‌తో కూడిన 'భూదార్'

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ , పలువురు మంత్రులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్న ఈ వేదికపై మంత్రి పొంగులేటి భూ సంస్కరణలతో పాటు ప్రభుత్వ ప్రగతిని వివరించారు.

**ముల్గుమాడ్‌లో పైలట్ ప్రాజెక్ట్ సక్సెస్..**

ఇప్పటికే ప్రతి జిల్లాలో 70 గ్రామాల్లో భూభారతి పనులు శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి పొంగులేటి తెలిపారు. పైలట్ ప్రాజెక్ట్ కింద మధిర నియోజకవర్గంలోని ముల్గుమాడ్ రెవెన్యూ గ్రామంలో సర్వే పూర్తి చేసి, సుమారు 476 మంది రైతులకు మ్యాప్‌లతో కూడిన భూదార్ కార్డులను సిద్ధం చేశామన్నారు. ఈ సభా వేదికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క చేతుల మీదుగా రైతులకు ఈ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, రాబోయే రోజుల్లో రాష్ట్రవ్యాప్తంగా అందరికీ ఇదే పద్ధతిలో కార్డులు ఇస్తామని మంత్రి ప్రకటించారు.

**నిరుద్యోగులకు వరం... మహిళలకు అండ**

ఈ రెండున్నర ఏళ్లలోనే సుమారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే దృఢ సంకల్పంతో మహిళా సంఘాలకు రూ.63 వేల కోట్లను సున్నా వడ్డీకే అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని మంత్రి కొనియాడారు. నిరుద్యోగ యువతను ఆదుకునేందుకు మొదటి రెండేళ్లలోనే రికార్డు స్థాయిలో 71 వేల ఉద్యోగాలను భర్తీ చేశామని, రాబోయే కొద్ది రోజుల్లోనే మరో 17 వేల నుంచి 20 వేల ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇవ్వబోతున్నామని సగర్వంగా ప్రకటించారు.

**అవినీతి పిల్లర్లపై కాళేశ్వరం...**

ప్రస్తుత ప్రజా ప్రభుత్వం కేవలం మాటలకే పరిమితం కాలేదని, చేతల్లో చూపిస్తోందని మంత్రి అన్నారు. గత పాలకులు తాము చేసిన తప్పులను, అబద్ధాలను ఈ ప్రభుత్వంపై రుద్దాలని చూస్తున్నారని మండిపడ్డారు. "ఎన్నికల ముందే చెప్పాం... కాళేశ్వరం ప్రాజెక్టులోని ప్రతి పిల్లర్‌లోనూ అవినీతి కొట్టొచ్చినట్లు కనిపిస్తోందని. ఇవాళ అదే నిజమైంది" అని విమర్శించారు. నీటిపారుదల శాఖపై ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలు హాస్యాస్పదంగా ఉన్నాయని, అబద్ధాల ప్రచారం మానుకోకపోతే ప్రజలు రాబోయే రోజుల్లోనూ తగిన బుద్ధి చెప్పడం ఖాయమని? హెచ్చరించారు.

**పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లే లక్ష్యం..**

అర్హులైన ప్రతి పేదవాడికి ఇల్లు అందించడమే రేవంత్ అన్న నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించి రెండవ విడత పూర్తి చేసిందని, రాబోయే రోజుల్లో మిగిలిన విడతలను కూడా శరవేగంగా పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లు అందజేస్తామని హామీ ఇచ్చారు.

# చల్‌గల్‌లో కేంద్రీయ విద్యాలయనికి 5 ఎకరాల కేటాయింపు బీజేపీ పోరాట ఫలితమే

-ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాం.
-విద్యార్థుల భవిష్యత్తు కోసం పోరాటం కొనసాగుతుంది
-బీజేపీ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ భోగ శ్రావణి.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై10



జగిత్యాలలో కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు చల్‌గల్ వాలంతరీ సెంటర్‌లో ఐదు ఎకరాల భూమిని కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం. 158ను బీజేపీ స్వాగతిస్తున్నట్లు జగిత్యాల నియోజకవర్గ ఇన్‌చార్జి డా. భోగ శ్రావణి తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు, ధర్మం, న్యాయం కోసం బీజేపీ చేసిన పోరాటానికి దక్కిన ఫలితమే ఈ నిర్ణయమని అన్నారు. శుక్రవారం కమల నిలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శ్రావణి మాట్లాడుతూ కేంద్రీయ విద్యాలయ ఏర్పాటుకు చల్‌గల్ వాలంతరి సెంటర్ ప్రాంతమే అనుకూలమని కేంద్రీయ విద్యాలయ సంఘటన్ అధికారులు గుర్తించారని అన్నారు. అభివృద్ధి కోసమే పార్టీ మారానని చెబుతున్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కారణంగానే సంవత్సరం కాలయాపన జరిగిందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ స్వార్థపూరితంగా తనకు భూములు ఉన్న చోట కెవి ఏర్పాటు కు స్థలాలు ప్రపోజ్ చేస్తే స్థల పరిశీలనకు వచ్చిన అధికారులు వాటిని తిరస్కరించినట్లు గుర్తు చేశారు. కేంద్రీయ విద్యాలయాన్ని చల్‌గల్ లోనే ఏర్పాటు చేయాలని ఎంపీ ధర్మపురి అరవింద్ చేపట్టిన నిరాహార దీక్షను ఎమ్మెల్యే పోలీసులతో అడ్డుకోవడమే కాకుండా బీజేపీ మహిళా నాయకులని కూడా చూడకుండా అరెస్టు చేసారని ఆరోపించారు. అయితే చివరికి బీజేపీ నాయకుల పోరాట ఫలితంగా విద్యార్థుల ప్రయోజనాలే గెలిచాయని వ్యాఖ్యానిం చారు. కాగా ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కేటాయించడం స్వాగతించదగ్గ నిర్ణయమే అయినప్పటికీ, పూర్తి స్థాయి కేంద్రీయ విద్యాలయానికి 10 ఎకరాల స్థలం అవసరమని శ్రావణి అభిప్రాయపడ్డారు. క్రీడా మైదానం, కమ్యూనికేషన్ స్కిల్స్, ఇతర మౌలిక వసతుల కోసం అదనంగా మరో ఐదు ఎకరాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఇందుకోసం బీజేపీ ఆధ్వర్యంలో ఉద్యమం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. జూలై 12న ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో కేవీ ఏర్పాటు కు భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కేంద్రీయ విద్యాలయం మంజూరుకు కృషి చేసిన ఎంపీ అరవింద్‌తో పాటు, రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని భూమి కేటాయింపుకు సహకరించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్‌కు పార్టీ నాయకులు ప్రజల పక్షాన కృతజ్ఞ తలు తెలిపారు. అలాగే తమ పోరాటాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లిన మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మ్యాదరి అశోక్, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు దూరిశెట్టి మమత, 42వ వార్డ్ కౌన్సిలర్ నిమ్మల నాగరాజు, జిల్లా కార్యదర్శులు పాత రమేష్, ముత్యంరెడ్డి, కాశెట్టి తిరుపతి, పూదరి శ్రీనివాస్, బద్దెల గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డికి కలలో కూడా కేసీఆర్ కనబడుతున్నాడు

-కాళేశ్వరం ప్రాజెక్టు పై చర్చలో విలేకరుల సమావేశంలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి వ్యాఖ్యలు.

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 10



ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీమంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రాణహిత జలాలు వినియోగం కోసం ఉమ్మడి రాష్ట్రంలో అప్పుడు కేంద్రంలో, మహారాష్ట్ర లో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఉండి కూడా ఏవిధమైన ఒప్పందం కుదురుచుకోలేకపోయారు. అప్పటి ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి కి మహారాష్ట్ర ముఖ్య మంత్రి లేఖ రాశారు. ఒప్పందం లేకుండా 148 మీటర్లకు మించి అంగీరించేది లేదని స్పష్టం చేశారు. తుమ్మడి హేట్టి కోసం ఏవిధమైన ఒప్పందం చేసుకోలేదు, కెసిఆర్ స్వయంగా ముంబై వెళ్లి చర్చించారు. మహారాష్ట్ర 148 మీటర్లకు మించి ఒప్పుకోవడం లేదని ప్రత్యామ్నాయం చూసుకోవాలని కేంద్ర జల సంఘం చైర్మన్ కేసీఆర్ కు లేఖ రాశారు. కెసిఆర్ కేంద్ర జల వనరుల శాఖ అనుమతితో మేడిగడ్డ, అన్నారం సుందిల్ల నిర్మాణాలు చేపట్టారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ సైతం అన్ని అనుమతులు పరిశీలించి అప్పు ఇచ్చింది. 2022లో 29లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం వచ్చింది. ప్రపంచ స్థాయి కంపెనీ ఎల్ అండ్ టి మేడిగడ్డ నిర్మాణం మాత్రమే కాదు హైదరాబాద్ మెట్రో నిర్మాణం కూడ చేపట్టింది. దెబ్బతిన్న పియర్స్ మరమ్మత్తు చేసుకోవడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. దెబ్బతిన్న పిల్లర్లు మరమ్మతులు చేపట్టి, ఉపయోగించుకోవాలని నేషనల్ డామ్ సేఫ్టీ అథారిటీ 2025 ఏప్రిల్ లో నివేదిక ఇచ్చి ఏడాది గడిచిపోయిన నేటికి మరమతులు చేపట్టలేదు. ప్రాణహిత జలాల కోసం తుమ్మడి హేట్టి వద్ద బ్యారేజ్ నిర్మాణం చేపడుతామని కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళికలో పేరుకొని, తట్టెడు మట్టి కూడా ఎతిపోయలేదు. ముఖ్యమంత్రి సానుకూల దృక్పథంతో ఉండాల్సి ఉండగ కేసీఆర్ పట్ల విషం నింపుకోవడంతో ఆ ప్రభా వం తెలంగాణ రైతులకు శాపంగా మారింది. ప్రభు త్వానికి అంకెలతో సహా కేటీఆర్ హరీష్ రావు నివేదించారు. రేవంత్ రెడ్డి కి కలల్లో కూడా కేసీఆర్ కనపడుతున్నరు. రాష్ట్ర ప్రయోజనాల కోసం ప్రాణ హిత జలాలకు సంబంధించి నీటి వినియోగం పై ఇంజనీర్లు లేఖ రాశారు. కన్నెపల్లి నుండి 9టీఏంసి ల నీరు ఎతిపోయవచ్చు. ప్రజలను తప్పుదోవ పట్టిందేందుకు రేవంత్ రెడ్డి భద్రాచలం కు ప్రమాదం పొంచి ఉందని ప్రచారం చేస్తున్నారు. 30 లక్షల క్యూసెక్కుల నీరు ప్రవహించిన భద్రాచలంలో ఎటువంటి సమస్య ఉత్పన్నం కాలేదు. ఎల్ నినో ప్రభావం తో ఉత్తమ్ కుమార్ రెడ్డి వృధాపోతున్న నీటిని ఏలా ఉపయోగించుకోవాలో చర్చించకుండా, పంటల సాగు పై సమీక్ష చేయడం విడ్డూరంగా ఉంది. మేడిగడ్డ, ఎల్లంపల్లి బ్యారేజ్ నిర్మాణం చేసినప్పు డు కూడా వరదలు మళ్ళించి, పనులు చేశారు ఇది సహజం. కేసీఆర్ దూరదృష్టి కి అభినందనలు తెలుపాలి. వృధా నీటిని దిగువ నుండి ఎగువకు రివర్స్ పంపింగ్ తో వరద కాల్వ ద్వారా ఎస్ఆర్ఎస్పి నింపేందుకు ప్రణాళికలు రూపొందించారు. కన్నెపల్లి నీటిని ఎత్తిపోస్తే కేసీఆర్ కు పేరు వస్తది అని నీటి వినియోగం అవకాశం ఉండి కూడా వినియోగిం చుకోలేక రేవంత్ రెడ్డి పాలన రైతులకు శాపంగా మారుతోంది. మేడిగడ్డ బ్యారేజ్ నిర్మాణం వ్యయం రూ.4700 కోట్లు మాత్రమే, ఎల్అండ్ టీ మేడిగడ్డ రీస్టోర్ చేసేందుకు సిద్ధముగా ఉన్నా పనులు చేపట్టడం లేదు. రేవంత్ రెడ్డి కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ఎద్దు లేవు, ఎవుసం లేదు. భవిష్యత్ లో త్రాగు నీటికి కొరత ఏర్పడే ప్రమాదం ఉంది. కేసీఆర్ పట్ల ద్వేషంతో రేవంత్ రెడ్డి కడుపు నిండా విషయం నింపుకున్నారు. రిటైర్డ్ ఉద్యోగుల సేవలు వినియోగిం చుకో ఎటువంటి ప్రయత్నం చేయకుండా ఎట్లా అయితది అని ప్రశ్నించారు. బేషజాలకు పోవద్దు. ఇది రాష్ట్ర రైతులకు సంబంధించిన అంశం. పరిస్థితులు చేయి దాటి పోకముందే ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలంగాణ బిడ్డ ఆలోచన చేయాలి. ఇంజనీర్లతో సమావేశం ఏర్పాటు చేసి, వారి సలహాలు సూచనలు తీసుకో, కన్నెపల్లి పరిశీలించూ, కరువును అధిగమి ంచేందుకు కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంత, పార్టీ పట్టణ అధ్యక్షుడు అయిల్నేని వెంకటేశ్వర్ రావు, మున్సిపల్ మాజీ చైర్పర్సన్ తాటిపర్తి విజయ లక్ష్మీ దేవేందర్ రెడ్డి, శీలం ప్రవీణ్ కుమార్, గాజుల రాజేందర్, కళ్లేపల్లి దుర్గయ్య, నేహాల్, ముంజాల రఘువీర్ గౌడ్, శ్రీరాముల గంగాధర్, కౌన్సిలర్స్ ప్రదీప్ ,హరీష్ సర్పంచులు పొట్టవతిని సతీష్, శీలం సురేందర్, పోనిశెట్టి మహేష్, నల్ల స్వామిరెడ్డి, నాయకులు ధర రమేష్ బాబు, రూప రఘు, రియాజ్, అబ్దుల్ బారి, చెట్పల్లి సుధాకర్, గుండా మధు, అభిరామ్, హరి వివిధ హోదాలో ఉన్న నాయకులు పాల్గొన్నారు.

# ఫారాలు నింపాలి.. డిజిటలైజేషన్ పూర్తి చేయాలి



-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-వేములవాడ ఎస్ఐఆర్ ప్రక్రియ పరిశీలన

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

ఎన్యూమరేషన్ ఫారాలు నింపాలి.. డిజిటలైజేషన్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్ )ప్రక్రియ లో భాగంగా వేములవాడ పట్టణంలోని 25 వార్డు లోని 178 పోలింగ్ బూత్, 27 వార్డు 160 పోలింగ్ బూత్ లో ఎన్యూమరేషన్ ఫారాలు బూత్ లెవల్ అధికారి నింపుతుండగా, శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఆన్లైన్ లో 2002 వివరాలు ఎలా తీసుకుంటున్నారు? యాప్ లో వివరాలు ఎలా నమోదు చేస్తున్నారో ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ఎస్ ఐ ఆర్ లో భాగంగా ప్రతి బూత్ లెవల్ అధికారి (బీ ఎల్ ఓ)లు ప్రతి రోజూ 100 ఎన్యూమరేషన్ ఫారాలు నింపేలా లక్ష్యం నిర్ణయించుకొని ముందుకు వెళ్లాలని ఆదేశించారు. మున్సిపాలిటీ పరిధిలో వార్డుల వారిగా, గ్రామాల్లో కూడా హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలని, వార్డు ఆఫీసర్లు ఇతర అధికారులు, వాలంటీర్లను నియమించాలని ఆదేశించారు. ఈ శనివారం ఎన్యూమరేషన్ ఫారాల్లో ఓటర్ల వివరాలు పక్కాగా నింపాలని, ఆదివారం అన్ని ఫారాలు తీసుకుని డిజిటలైజేషన్ చేయాలని సూచించారు. ఫారాలు నింపడం, డిజిటలైజేషన్ లో వెనుకబడి ఉన్న బీఎల్ఓలకు సహాయకులను నియమించి.. ప్రక్రియ వేగంగా పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. పరిశీలనలో డీఆర్ఓ జయశ్రీ, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.



# పోతంగల్ లో ఉచిత కంటి వైద్య శిబిరం

-లయన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి వారి ఆధ్వర్యంలో



పోతంగల్ తెలంగాణ పత్రిక జూలై 10.

పోతంగల్ గ్రామపంచాయతీ కార్యాలయంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి అధ్యక్షులు నార్ల సాయి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు . ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కల్లూరి సంధ్య హన్మండ్లు ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో బోధన్ లైన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వైద్యుల సహకారంతో గ్రామస్తులకు ఉచితంగా 138 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, వారిలో 21 మందికి మోతి బిందు ఉన్నట్లు గుర్తించి, బోధన్ లైన్స్ ఇంటర్నేషనల్ ఆసుపత్రి నందు ఉచితంగా ఆపరేషన్ చేయుటకు తరలించారని ఆమె తెలిపారు. జనరల్ లైన్స్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో 168 మంది గ్రామస్తులకు ఈసీజీ షుగర్ బిపి థైరాయిడ్ వ్యాధులకు ఉచితంగా వైద్యం చేసి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామాలలో ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేసినప్పుడు గ్రామస్తులందరూ సద్వినియోగపర్చుకోవాలని సర్పంచ్ సంధ్య హన్మండ్లు కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గులాం నబి కంటి వైద్యులు అజయ్, జనరల్ హాస్పిటల్ వైద్యులు విక్రమ్ కృష్ణ చిన్న పిల్లల వైద్యులు ప్రవీణ్ లైన్స్ క్లబ్ ఆఫ్ కోటగిరి అధ్యక్షులు నార్ల సాయి శ్రీనివాస్ జానకిరామ్ క్యాంప్ ఇంచార్జ్ హనుమంతరావు పటేల్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గురుకుల కళాశాల మొదటి సంవత్సరం ఖాళీ సీట్ల భర్తీ



మునగాల - ప్రతినిధి, జూలై10, తెలంగాణ పత్రిక

కోదాడ మండల పరిధిలోని నెమలిపురి కాలనీ లో నిర్వహించబడుతున్న తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల (బాలుర ) మునగాల నందు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఎంపీసీ, బైపీసీ గ్రూప్ లలో ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కి 2025-26 విద్యాసంవత్సరం లో 10వ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన బాలుర నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ జి. శ్రీరామ్ ఒక ప్రకటనలో తెలిపారు. 10వ తరగతి లో సాధించిన మార్కుల ఆధారంగా మెరిట్ ప్రాతిపదికన ఖాళీలు భర్తీ చేయబడును. సంప్రదించవలసిన నెంబర్ 7995010664.

# అనాధాశ్రమంలో అన్న వితరణ

మునగాల - ప్రతినిధి, జూలై10, తెలంగాణ పత్రిక



వాసవి క్లబ్ కోదాడ వారి ఆధ్వర్యంలో ముకుందాపురం ఇందిరా అనాధాశ్రమంలో శుక్రవారం చొప్పవరపు మంగతయారు 3వ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు కోడలు దక్షిణామూర్తి, బిందు, యువరాజ్ సత్యనారాయణ సహాయార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ కోదాడ అధ్యక్షులు ఓరుగంటి పాండు, రీజనల్ చైర్మన్ వంగవీటి నాగరాజు ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ వంగవీటి లోకేష్, కోమరబండ వాసవి క్లబ్ ఓరుగంటి శ్రీనివాసరావు, డిస్టిక్ ఇంచార్జ్ బెలిదే భరత్, కొదుమూరి అఖిల్ సాయి, తదితరులు పాల్గొన్నారు.

# వాట్సాప్ గ్రూపులలో చక్కెర్లు కొడుతున్న గాయత్రి దాబా అక్రమాలు

-అనుమతులు లేవు, పాడు బిర్యాని, అక్రమ మద్యం
- అధికారులు మాత్రం మౌనం

ఇల్లంతకుంట, జూలై 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండల కేంద్రంలోని గాయత్రి దాబా హోటల్ పై వాట్సాప్ గ్రూపులలో తీవ్ర చర్చ జరుగుతోంది. నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారం చేస్తున్న ఈ దాబాపై వెంటనే చర్యలు తీసుకోవాలని నెటిజన్లు డిమాండ్ చేస్తున్నారు. వాట్సాప్ గ్రూపులలో వైరల్ అవుతున్న ఫిర్యాదుల ప్రకారం... ఈ దాబాలో దాబా పేరుతో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నారని, నాణ్యతలేని ఆహార పదార్థాలు, అక్రమ స్నాక్స్ అమ్ముతూ ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి. పాడైపోయిన బిర్యాని పెట్టడంతో కస్టమర్లు ప్రశ్నించగా “తింటే తినండి, లేకపోతే వెళ్లిపోండి” అంటూ బిర్యానిని చెత్తబుట్టలో పారేసిన ఘటన కూడా గ్రూపులలో చర్చకు వచ్చింది. మమ్ములను ఏ అధికారులు ఏమీ చేయలేరు. అందరికీ మామూలు ఇస్తున్నాం” అని దాబా సిబ్బంది బెదిరించినట్టు గ్రూపులోని సందేశాలలో పేర్కొన్నారు. అనుమతులు లేకుండా కొనసాగుతున్న ఈ దాబాపై ఫుడ్ సేఫ్టీ, ఎక్సైజ్ అధికారులు మూకుమ్మడిగా దాడులు చేసి, పరిసరాలను శుభ్రం చేయించాలని వాట్సాప్ గ్రూపులలో ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఇంతలా చర్చ జరుగుతున్నా సంబంధిత అధికారులు మాత్రం ఇంకా స్పందించకపోవడం గమనార్హం.

## విద్యాసంస్థల బంద్ విజయవంతం




ముధోల్:జూలై10(తెలంగాణ పత్రిక)

విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తున్న ప్రభుత్వ వైఖరికి నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలలు బంద్ విజయవంతం అయ్యింది. రాష్ట్రవ్యాప్త విద్యార్థి సంఘాల పిలుపు మేరకు ఏఐపిఎస్ యూ, పిడిఎస్ యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ బి, ఏఐఎస్ఎఫ్ చేపట్టిన బంద్ మండల కేంద్రంలో అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా మద్దతు తెలిపాయి. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడారు. రాష్ట్రంలో విద్య శాఖ మంత్రి లేకపోవడంతో విద్య వ్యవస్థ గడి తప్పిందన్నారు. 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేలకు కుదించే విలీన ఆలోచనలను తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ లెక్చరర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. ప్రైవేటు కార్పోరేట్ పాఠశాలల ఫీజు దోపిడిని అరికట్టడానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని చెప్పారు. ప్రభుత్వం మొండి వైఖరిని విడిచి డిమాండ్లను పరిష్కరించాలని లేనియెడల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో ఏఐపియు ఎస్ జిల్లా కార్యదర్శి గడపాలి పరమేష్, పీడీఎస్యూ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే మహేందర్, ఏఐపీఎస్ యూ జిల్లా కమిటీ నాయకులు రాజారామ్, ప్రతాప్, దీపక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీహెచ్సీ ఇల్లంతకుంట నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించిన డీఎంహెచ్వో డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక



జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి (డీఎంహెచ్వో) డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్ శుక్రవారం ఇల్లంతకుంట సామాజిక ఆరోగ్య కేంద్రం (సీహెచ్సీ) నూతన భవన నిర్మాణ పనులను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతి, నాణ్యత, భద్రతా ప్రమాణాలు, పనులు పూర్తి చేసే గడువుపై సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్తో సమీక్ష నిర్వహించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్మిస్తున్న ఈ భవనాన్ని నిర్దేశిత గడువులో, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఆసుపత్రి భవనం పూర్తయిన అనంతరం రోగులకు మరింత సౌకర్యవంతమైన వాతావరణంలో వైద్య సేవలు అందేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని డీఎంహెచ్వో సూచించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ప్రతి దశను పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు.ఈ పరిశీలనలో ప్రోగ్రాం అధికారులు డా. నాగేంద్ర బాబు, డా. రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలి: సీఐటీయూ డిమాండ్

దమ్మపేట తెలంగాణ పత్రిక జూలై 10




దమ్మపేట: అంగన్వాడీ టీచర్లు, సహాయకుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని కోరుతూ 'డిమాండ్స్ డే' సందర్భంగా ప్రాజెక్ట్ ఆఫీసర్ సత్య హేమసత్యకు శుక్రవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడంలో అంగన్వాడీలు చేస్తున్న కృషి ప్రశంసనీయమని కొనియాడారు. అయితే, ఐసీడీఎస్ లో పదవీ విరమణ పొందిన టీచర్లు, హెల్పర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ నిధులు విడుదల చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శించారు.

**ముఖ్య డిమాండ్లు:**

కనీస వేతనం: 45వ ఐ.ఎల్.సి సిఫార్సుల మేరకు అంగన్వాడీ ఉద్యోగులకు కనీస వేతనం ?18,000 నిర్ణయించి అమలు చేయాలి. చట్టబద్ధ సౌకర్యాలు: అంగన్వాడీ సిబ్బంది అందరికీ చట్టబద్ధమైన సౌకర్యాలు కల్పించాలి. బీఎల్ఓ డ్యూటీల రద్దు: అంగన్వాడీ సెంటర్లలో చిన్నారులను అంటిపెట్టుకుని ఉండే టీచర్లకు బీఎల్ఓ డ్యూటీలు అప్పగించడం దారుణమని, ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మురారి రఘు, అంగన్వాడీ ప్రాజెక్టు నాయకురాలు సూరమ్మ, జయ, జ్యోతి, లక్ష్మి, సుజాత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక సిద్ధం చేయాలి: జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్








సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

జిల్లాలోని ప్రతి గ్రామానికి సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించి, గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు. గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై ఇల్లంతకుంట, గంభీరావుపేట, ఎల్లారెడ్డిపేట, తంగళ్లపల్లి, వీర్నపల్లి, ముస్తాబాద్ మండలాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు జిల్లా కేంద్రంలోని పద్మనాయక కల్యాణ మండపంలో శుక్రవారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ జనాభా, అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని, పాఠశాలల్లో కనీస వసతులు, మురుగునీటి కాలువలు, తాగునీటి సదుపాయాలు, ఇతర మౌలిక వసతులకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు, వీబీజీ (ఎదీ+) నిధులను నిబంధనల మేరకు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నీటి సంరక్షణ, ఇంకుడు గుంతలు, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ పనులు చేపట్టాలని, శ్రీనిధి పథకం ద్వారా స్వయం ఉపాధి కార్యక్రమాలు అమలు చేసే అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.గ్రామాల్లో నీటి ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయడం, మురుగునీటి కాలువలను పరిశుభ్రంగా ఉంచడం, ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరించి సెగ్రిగేషన్ షెడ్లకు తరలించడం తప్పనిసరిగా చేయాలని ఆదేశించారు. డెంగ్యూ, టైఫాయిడ్ వంటి వ్యాధుల నివారణకు మంగళవారం, శుక్రవారం డ్రైడే నిర్వహించడం, నిల్వ నీటిని తొలగించడం, అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ చల్లడం, ఫాగింగ్ నిర్వహించాలని సూచించారు.ప్రతి ఇంటికి నాలుగు రకాల చెత్త బుట్టలు అందించి చెత్తను వేర్వేరుగా సేకరించే విధానం అమలు చేయాలని, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని నిరోధించి నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేసి అవసరమైతే జరిమానాలు విధించాలని తెలిపారు. గ్రామపంచాయతీల ఆదాయ వనరులను పెంపొందించేందుకు ఇంటి పన్ను, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను పూర్తిస్థాయిలో వసూలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎల్నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్నందున వ్యవసాయ శాఖ సూచనల మేరకు రైతులు స్వల్పకాలిక పంటలు, కూరగాయలు, పప్పుధాన్యాలు, ఆయిల్ పామ్ సాగు వైపు మొగ్గు చూపేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో వెంకట మాధవరావు, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి జయశీల, మిషన్ భగీరథ ఈఈ అన్వర్, సంబంధిత మండలాల ఎంపీడీఓలు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణలో డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలి










-భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 10

ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా చేపడుతున్న డిజిటలైజ్ ప్రక్రియ వేగవంతం చేయాలని భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ పవన్ కుమార్ శర్మ అన్నారు. శుక్రవారం న్యూ ఢిల్లీ నుండి కార్యదర్శి నవీన్ కుమార్ తో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి, అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, కలెక్టర్లతో ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఐ డి ఓ సి కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, అదనపు కలెక్టర్ వేణుగోపాల్ తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం డిప్యూటీ ఎన్నికల కమిషనర్ మాట్లాడుతూ.. ఎన్నికల జాబితాలో పారదర్శకత ప్రజాస్వామ్య బలోపేతానికి కీలకమని అన్నారు. ప్రతి ఎన్నికకు ముందు ఎన్నికల జాబితాను నవీకరించవలసిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉందని తెలిపారు. 18 సంవత్సరాల వయసు నుండి అర్హత కలిగిన ప్రతి భారత పౌరుడు, ఆయా నియోజకవర్గంలో సాధారణ నివాసితులు, చట్టపరంగా అనర్హులు కాని వారు ఓటరుగా నమోదు కావచ్చని తెలిపారు. ఇంటింటి సర్వేలు, బూత్ స్థాయి అధికారుల పని తీరు, ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తొలగింపు, సవరణ ప్రక్రియలను ఖచ్చితత్వంతో నిర్వహించాలని ఆదేశించారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా మిగిలిన ఎన్యుమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేసి ఈ నెల 24 తేదీ నాటికి డిజిటైజేషన్ ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ నిర్ణీత కాల వ్యవధిలో ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని, దేశ వ్యాప్తంగా గతంలో కూడా పలు మార్లు ప్రత్యేక సవరణ కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఏ ఒక్క అర్హులైన పౌరుడు ఓటు హక్కు కోల్పోకుండా, అనర్హులు జాబితాలోకి చేరకుండా జిల్లా ఎన్నికల అధికారులు కఠిన చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎన్యూమరేషన్ ఫారమ్ అందజేసిన ఓటర్లందరినీ ముసాయిదా జాబితాలో చేర్చడం జరుగుతుందని, విచారణ లేకుండా ఏ ఓటరు పేరును జాబితా నుండి తొలగించకూడదని తెలిపారు. దరఖాస్తుదారులకు తగిన విచారణ ద్వారా వారి అర్హతను ధృవీకరించిన అనంతరం తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. తుది జాబితా ప్రచురణ తర్వాత ఎవరైనా అసంతృప్తిగా ఉంటే జిల్లా మేజిస్ట్రేట్కు అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ సవరణ ప్రక్రియలో భాగంగా పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ చేపట్టడం జరుగుతుందని, ఏ పోలింగ్ కేంద్రంలోనూ 1 వేయి 200 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉండకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ ప్రక్రియ 99.6 శాతం, డిజిటైజేషన్ ప్రక్రియ 21.94 శాతం పూర్తి అయ్యాయని, మిగిలిన ఫారాలు శుక్రవారం పంపిణీ పూర్తి చేసి డిజిటైజేషన్ ప్రక్రియ వేగవంతం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ఇల్లందు ఈ ఆర్ వో రవీంద్రనాథ్, కొత్తగూడెం తాసిల్దార్, పుల్లయ్య, మణుగూరు తాసిల్దార్ నరేష్, ఎలక్షన్ సెల్ సూపర్డెంట్ రంగ ప్రసాద్, డి ఎం ఎల్ టి సాయి కృష్ణ, పినపాక ఎలక్షన్ డి టి అనూష ఎలక్షన్ సెల్ సిబ్బంది నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలి : అదనపు కలెక్టర్ గడ్డం నగేష్





సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాద క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. శుక్రవారం ఉదయం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, వేములవాడ లోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను అదనపు కలెక్టర్ పరామర్శించారు. క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితులను, వారికి అందిస్తున్న చికిత్స గురించి అదనపు కలెక్టర్ సంబంధిత వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వారికి మెరుగైన వైద్యంతో పాటు మందులు, భోజనం క్రమం తప్పకుండా అందించాలని, వారి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని వైద్యులు, సిబ్బందిని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో జిలా వైద్యాధికారి ఏంజెలినా అల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ జయంత్, వైద్యులు, తదితరులు ఉన్నారు.

# సింగరేణిలోని 5 గనులకు జాతీయ స్థాయిలో అత్యుత్తమ 5-స్టార్ రేటింగ్

-అత్యుత్తమ గనులుగా ఆర్.కె న్యూటెక్, ఆర్.కె-6, జె.వి.ఆర్ ఓసి-2,.
-ఖైరిగూడ ఆర్. జి ఓసీ-1 గనులు.
-7 విభాగాల్లో 50 అంశాలలో అత్యుత్తమంగా నిలిచిన గనులు.
-ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అభినందనలు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 10

కేంద్ర బొగ్గు శాఖ ప్రతీ ఏటా నిర్వహించే అత్యుత్తమ గనుల ఎంపికలో ఈ సారి సింగరేణి సంస్థ నుండి 5 గనులు 5-స్టార్ రేటింగ్ సాధించి జాతీయ స్థాయి ఉత్తమ అవార్డులకుఎంపికయ్యాయి. కేంద్ర బొగ్గు శాఖ విడుదల చేసిన జాబితాలో శ్రీరాంపూర్ ఏరియాకు చెందిన ఆర్.కె న్యూటెక్, ఆర్.కె-6, సత్తుపల్లి ఏరియా నుండి జె.వి.ఆర్ ఓసి-2, బెల్లంపల్లి ఏరియా నుండి ఖైరిగూడ ఓపెన్ కాస్టు గని, రామగుండం-3 ఏరియా నుండి ఆర్.జి ఓసి-1 గనులు అత్యుత్తమ 5-స్టార్ రేటింగ్ గనులుగా ఎంపికైనట్లుగా ప్రటించారు. దేశవ్యాప్తంగా 382 గనులు ఈ 5 స్టార్ రేటింగ్ కోసం దరఖాస్తు చేసుకోగా.. అందులో 50 గనులు 5 స్టార్ రేటింగ్‌కు ఎంపిక కాగా, అందులో 5 గనులు సింగరేణి నుంచి ఉండటం విశేషం. గత ఏడాది 4 గనులకు ఈ 5-స్టార్ రేటింగ్ రాగా ఈ సారి 2024-2025 సంవత్సరానికి గాను సింగరేణి చరిత్రలోనే అత్యధికంగా 5 గనులకు 5-స్టార్ రేటింగ్ లభించడం విశేషం. దీనిపై రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు ఉత్తమ గనుల అధికారులకు, కార్మికులకు, సిబ్బందికి తన అభినందనలు తెలిపారు. ఇతర గనులకు కూడా ఈ గనులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. బొగ్గు గనుల్లో ఉత్తమ పని విధానం, కార్మిక సంక్షేమం, పర్యావరణహిత చర్యలు, సమీప గ్రామాల అభివృద్ధి వంటి 7 ప్రధాన విభాగాల్లో మొత్తం 50 అంశాలలో అత్యుత్తమంగా ఉంటున్న గనులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ వారు తన అనుబంధ సంస్థ అయిన కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ ద్వారా ప్రతీ ఏడాది ఈ పోటీని నిర్వహిస్తున్నారు. కోల్ కంట్రోలర్ ఆర్గనైజేషన్ వారు ప్రతీ ఏటా దేశ వ్యాప్తంగా ఉన్న బొగ్గు గనుల నుండి 5-స్టార్ రేటింగ్ లో పాల్గొనవల్సిందిగా ఆహ్వానం పలుకుతుంటారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ బొగ్గు మైనింగ్ కంపెనీలు ఈ 5-స్టార్ రేటింగ్ కోసం స్వీయ మూల్యాంకనం నిర్వహించుకుని దరఖాస్తు చేస్తుంటాయి. ఇందులో ప్రధానంగా 7 విభాగాల్లో గనుల ప్రతిభ, పని పరిస్థితులు పరిగణనలోకి తీసుకుంటారు. ఆ గనుల్లో మైనింగ్ ఎలా నిర్వహిస్తారు? బొగ్గు తవ్వకం టెక్నాలజీని సమర్థవంతంగా వాడుతున్నారా? గని ఆర్థిక పరిస్థితులు ఎలా ఉన్నాయి? గని ప్రభావిత ప్రాంతాలలో, గ్రామాలలో సంక్షేమ చర్యలు, కార్మిక సంక్షేమ చర్యలు ఏ స్థాయిలో అమలవుతున్నాయి?, రక్షణ, కార్మికుల భద్రతకు తీసుకొంటున్న చర్యలు, పర్యావరణహిత చర్యలు వంటివి పరిశీలనకు తీసుకొంటారు. ఈ 7 ప్రధాన విభాగాల్లో మొత్తం 50 అంశాలలో ఏ గనులు అయితే నూటికి 90 శాతం మార్కులు పై బడి సాధిస్తాయో వాటిని 5-స్టార్ (అత్యుత్తమ) గనులుగా గుర్తిస్తారు. 5-స్టార్ రేటింగ్ ఇచ్చేముందు కోల్ కంట్రోలర్ విభాగానికి చెందిన నిపుణుల బృందం ఆ గనులను సందర్శించి, ఆ గనులు ఇచ్చిన సమాచారం సరైనదేనా? కాదా? అని తనిఖీ చేస్తారు. ప్రత్యక్ష పరిశీలనలో సంతృప్తి చెందిన తర్వాతనే అత్యుత్తమ గనులను 5-స్టార్ రేటింగ్ గనులుగా ఎంపిక చేసి ప్రకటిస్తారు. సింగరేణి సంస్థలో కూడా కోల్ కంట్రోలర్ విభాగం నిపుణుల బృందం ఇటీవల ప్రత్యక్ష పరిశీలన జరిపింది. అనంతరం 5 గనులను 5 స్టార్ రేటింగుకు ఎంపిక చేసింది. సింగరేణి సంస్థ పనితీరుకు, రక్షణ, భద్రత, పర్యావరణహిత చర్యల అమలుకు గుర్తింపుగా ఈ అవార్డులు లభించాయని ఉత్తమ గనుల అధికారులు పేర్కొంటున్నారు.


### 4 స్టార్ రేటింగ్ లో మరో 17 గనులు

ఇదిలా ఉంటే 5-స్టార్ కన్నా కొంచెం తక్కువ మార్కులు (80-90 శాతం) సాధించిన గనులను 4 స్టార్ రేటింగ్ గనులు అంటారు. ఈ గనులకు ఎటువంటి అవార్డులు ఇవ్వరు కానీ దాదాపు ఉత్తమ శ్రేణి వరకు వచ్చిన గనులుగా గుర్తింపు వస్తుంది. సింగరేణిలో ఈ సారి 4-స్టార్ రేటింగ్ ను 17 గనులు సాధించడం విశేషం. కొద్ది మార్కుల తేడాతో ఈ గనులు 5-స్టార్ రేటింగ్ ను కోల్పోయాయి. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అభినందనలు సింగరేణిలో 5 గనులు తమ అత్యుత్తమ పనితీరుతో జాతీయ స్థాయిలో 5-స్టార్ రేటింగ్ గనులుగా గుర్తింపు పొందినందుకు రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క అభినందనలు తెలిపారు. క్రమ శిక్షణ, రక్షణ, సంక్షేమ కార్యక్రమాలు, పర్యావరణహిత చర్యలను సమర్థంగా అమలు జరుపుతూ, రాష్ట్ర అవసరాలకు తగిన బొగ్గును ప్రమాద రహితంగా అందిస్తున్నందుకు ఆయన సంస్థ యాజమాన్యానికి, గనుల అధికారులకు, కార్మికులకు తన అభినందనలు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని గనులు అత్యుత్తమ పనితీరుతో 5-స్టార్ రేటింగ్ సాధించాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు.

# బాధితుల సమస్యల పరిష్కారానికై ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి





-సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలి.
-లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక జూలై 10

జిల్లా ఎస్పీ రోహిత్ రాజు లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ ను శుక్రవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో వర్టికల్స్ వారీగా విధులు నిర్వర్తించే సిబ్బందిని ఒక్కొక్కరిగా వారి పనితీరు గురించి పరిశీలించారు.సీసీటీఎన్ఎస్ 2.0 వ్యవస్థను సమర్థవంతంగా వినియోగించి పోలీసు సేవలను మరింత వేగవంతంగా, పారదర్శకంగా అందించాలని సూచనలు చేశారు.సీఐఈఆర్ పోర్టల్ వినియోగంపై సిబ్బందికి పలు సూచనలు చేశారు. స్టేషన్ పరిధిలోని క్రైమ్ ప్రాపర్టీని పరిశీలించి వాటి భద్రత,నిర్వాహన పై అధికారులకు పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా నిత్యం పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని తెలిపారు.పెట్రోలింగ్,బ్లూ కోల్ట్స్ వాహనాలతో సంచరిస్తూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.డయల్ 100 కు ఫోన్ రాగానే సంఘటనా స్థలానికి చేరుకొని బాధితులకు అండగా నిలవాలని సూచించారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు,సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్పీ ఆదినారాయణ, చుంచుపల్లి సీఐ ఆర్. వెంకటేశ్వర్లు, ఎస్సైలు అఖిల, రాజమౌళి సిబ్బంది పాల్గొన్నారు.


# ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం



-27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా తగ్గిస్తే ప్రభుత్వంపై ఉద్యమం తప్పదు
-అధికారం చేపట్టే రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్న విద్యాశాఖ మంత్రి నియమించర
-ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లాలో విద్యాసంస్థల బంద్ విజయవంతంగా అయ్యింది. ఏఐఎస్ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేస్తూ విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర చేస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండున్నర సంవత్సరాలు అవుతున్న విద్యారంగ సమస్యలు పరిష్కరించమంటే రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరు ఎట్టనట్టు వ్యావహరించడం బాధాకరమైన అన్నారు. రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4 వేల కస్టర్ గా చేసి పేద విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్ర ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ఆరోపించారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఫీజు నియంత్ర చట్టాన్ని అమలు చేసి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలను అరికట్టాలని వారి డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను 7వేల కోట్లను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఆనాడు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు టిపిసిసి చీ ఫ్ నేటి ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మేం అధికారంలోకి వస్తే విద్యార్థులకు రావాల్సిన ఫీజు బకాయిలను వెంటనే చెల్లిస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు కావస్తున్న ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయడంపై అంతర్యం ఏమిటనే ప్రశ్నించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయండి డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించి ప్రభుత్వ విద్య విద్యార్థులకు తల్లిదండ్రులకు భరోసా కల్పించాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వంపై ఉందని వారు అన్నారు. అలాగే ఈ బంద్ కు సహరించిన విద్యార్థులకు, పాఠశాల , కళశాలకు, తల్లిదండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్, ఉపాధ్యక్షులు పెండెల అధిత్య, బర్రెంకల శ్రీహరిక మరియు నాయకులు చందు, అక్షయ్, అమర్ ,చరణ్,కార్తీక్,మహేష్,రాజు,అనిల్,ఈశ్వర్, జానీ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల భద్రత కోసం తక్షణ చర్యలు చేపట్టాలి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జెడ్పీఎస్ఎస్ గర్ల్స్ గీతానగర్ హైస్కూల్ సమీపంలో, పోలీస్ స్టేషన్ ఎదుట తరచూ రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతంలో పాఠశాల ఉన్నప్పటికీ తగిన హెచ్చరిక సూచిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, జీబ్రా క్రాసింగ్ వంటి భద్రతా ఏర్పాట్లు లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.ఈ రహదారిపై మార్కెట్ వైపు, సిద్దిపేట వైపు వెళ్లే వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ప్రతిరోజూ దాదాపు 1000 మంది విద్యార్థినులు ఈ రహదారిని దాటి పాఠశాలకు రావడం, వెళ్లడం జరుగుతోంది. దీంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉంది.అందువల్ల సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పాఠశాల సమీపంలో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయడం, హెచ్చరిక బోర్డులు, జీబ్రా క్రాసింగ్, వేగ పరిమితి సూచనలు ఏర్పాటు చేయడం, అవసరమైన ఇతర భద్రతా చర్యలు చేపట్టాలని వినమ్రంగా కోరుతున్నాను. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యత ఇచ్చి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

## చేనేత సహకార సంఘాల ఎన్నికల్లో డబ్బు,మద్యం ప్రలోభాలకు లొంగవద్దు... మారం శ్రీనివాస్



మిర్యాలగూడ ప్రతినిధి//జూలై 10:(తెలంగాణ పత్రిక):-

చాలా సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించింది. ఆలస్యంగా రాక రాక వచ్చిన ఈ అవకాశాన్ని చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక వేత్త మారం శ్రీనివాస్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో డబ్బు, మద్యం ప్రలోభాలకు, రాజకీయ మరియు కుల పెద్దల ఒత్తిడికి లొంగవద్దని చేనేత కార్మికులకు విజ్ఞప్తి చేశారు. మీ ఓటు కోసం అడ్డదారిలో వచ్చే వారు మీ భవిష్యత్తులో వాటా తీసుకోవడానికే వస్తున్నారు. జాగ్రత్త నేతన్న అని ఆయన హెచ్చరించారు. నిజంగా చేనేత కార్మికుల భవిష్యత్తును కాపాడే, సంఘం కోసం నిస్వార్థంగా పనిచేసే నాయకుడినే ఎన్నుకోవాలని సూచించారు. తప్పుడు వ్యక్తిని ఎన్నుకుంటే నష్టపోయేది ప్రస్తుత తరమే కాదు, ముందు తరాల భవిష్యత్తు కూడా అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున అందరూ ఆలోచించి స్వచ్ఛందంగా మంచి చేనేత నాయకుడికి ఓటు వేసి తమ వృత్తిని, సంఘాన్ని కాపాడుకోవాలని మారం శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

## బీహార్ కార్మికులకు అండగా యువచైతన్య దీపం ఫౌండేషన్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని అర్బన్ అనుపురం గ్రామ పరిధిలో కరీంనగర్ ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి వేములవాడ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బీహార్‌కు చెందిన వలస కార్మికులను యువచైతన్య దీపం ఫౌండేషన్ వ్యవస్థాపకుడు శేఖర్ సేనాపతి పరామర్శించారు.ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి తన బృందంతో కలిసి బాధితులకు పాలు, బ్రెడ్ అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఉపాధి కోసం రాష్ట్రాలు దాటి వచ్చిన కార్మికులకు ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమని పేర్కొంటూ, వారికి ధైర్యం చెప్పారు. భోజనం లేదా ఇతర అవసరాలు ఏమైనా ఉంటే ఫౌండేషన్‌ను సంప్రదించాలని సూచిస్తూ ఫౌండేషన్ ఫోన్ నంబర్‌ను అందించారు.ప్రమాదంలో గాయపడిన కార్మికులను ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని ఈ సందర్భంగా శేఖర్ సేనాపతి కోరారు.అనంతరం వేములవాడ పట్టణ సీఐ వీర ప్రతాప్ ఆసుపత్రికి చేరుకుని బాధితులను పరామర్శించారు. ఆయన కూడా పేషంట్లకు పాలు, బ్రెడ్ అందజేసి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని ధైర్యం చెప్పారు. ఈ సేవా కార్యక్రమంలో శేఖర్ సేనాపతి సతీమణి, వారి కుమార్తె, ఫౌండేషన్ సభ్యులు ఎండీ ఫిరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విలీన ఆలోచనను విరమించుకోవాలి: ఎస్ఎఫ్ఐ డిమాండ్

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 10



దమ్మపేట: విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో ప్రభుత్వ పాఠశాలలను కుదించే (విలీనం చేసే) ఆలోచనను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని, విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని కేటాయించాలని ఎస్ఎఫ్ఐ నాయకుడు ఎన్. ప్రసాద్ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల పిలుపులో భాగంగా దమ్మపేటలో ప్రభుత్వ పాఠశాలల సంపూర్ణ బంద్‌ను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు సక్రమంగా నిధులు కేటాయించకపోవడం వల్లే పేదలకు నాణ్యమైన విద్య అందడం లేదని విమర్శించారు. విద్యా రంగం ప్రైవేటీకరణ చెందడం వల్ల కేవలం కార్పొరేట్ శక్తులకే మేలు జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి, తక్షణమే ఫీజు నియంత్రణ చట్టాన్ని తీసుకువచ్చినప్పుడే సామాన్య ప్రజలకు న్యాయం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.

**ముఖ్యమైన డిమాండ్లు:**

విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి, బడి బస్సులు నడపడంతో పాటు ఉచిత బస్సు పాసులు ఇవ్వాలి. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచి, పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, విద్యార్థి సంఘ నాయకులు హరేష్, యుగంధర్, శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

-వాజేడు మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంత



వాజేడు తెలంగాణ పత్రిక జులై 10

వాజేడు, జూలై 10: ప్రభుత్వ విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రైవేట్ పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తక్షణమే అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న మెస్ కాస్మెటిక్ చార్జీలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు ఎస్ఎఫ్ఐ పిలుపు మేరకు వాజేడు మండల వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల నాయకులు తల్లడి సంతోష్ మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యమైన భోజనం, తాగునీరు, వసతి వంటి సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టేందుకు ఫీజుల నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, విద్యార్థులకు రావాల్సిన పెండింగ్ మెస్ కాస్మెటిక్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. విద్యను వ్యాపారంగా మార్చే విధానాలను ప్రభుత్వం విరమించి, ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని అన్నారు. ఈ బంద్‌కు విద్యార్థులు, యువజనులు విశేషంగా సహకరించి విజయవంతం చేశారని, ప్రభుత్వ విద్యారంగ సమస్యలు పరిష్కరించే వరకు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు తొర్రెమ్ సంతోష్,వంశీ, సాయి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానం

-నవంబర్ 28న పరీక్ష
- జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)



జవహర్ నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో 2027-28 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశాల కోసం జవహర్ నవోదయ విద్యాలయ సెలక్షన్ టెస్ట్ - జేఎన్వీఎస్టీ 2027 నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలల్లో ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అర్హులైన విద్యార్థులు ఈ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ దరఖాస్తుల సమర్పణకు జూలై 31, 2026లి చివరి తేదీ అని స్పష్టం చేశారు. అభ్యర్థులు https://navodaya.gov.in లేదా http://cbseitms.rcil.gov.in/nvs/ వెబ్‌సైట్ల ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. జవహర్ నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నవంబర్ 28, 2026 న జిల్లాలో నిర్ణయించిన పరీక్షా కేంద్రాల్లో నిర్వహించబడుతుందని తెలిపారు. జిల్లాలో అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని అధిక సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ కోరారు. అలాగే విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ప్రవేశాలపై విస్తృత ప్రచారం నిర్వహించి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

## వామపక్ష విద్యార్థి సంఘాలతో కలిసి విద్యాసంస్థల బంద్ విజయవంతం

-తక్షణమే విద్య హక్కు చట్టం అమలు చేయాలి.
-ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల బోర్డు ఏర్పాటు చేయాలి.
-పెండింగ్ లో ఉన్న ఖాళీ పోస్టులను భర్తీ చేయాలి.
-విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి.

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 10:(తెలంగాణ పత్రిక):-




తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని జూలై 10వ తేదీన విద్యార్థి సంఘాలు, ఎస్ఎఫ్ఐ, ఎఐఎస్బి, ఎఐఎఫ్డిఎస్, ఎఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ పిలుపులో భాగంగా నల్గొండ జిల్లా మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలో ఉన్నటువంటి ప్రైవేట్ గవర్నమెంట్ పాఠశాలలు కళాశాలలను పూర్తిస్థాయి సంపూర్ణంగా బంద్ నిర్వహించడం. ఈ సందర్భంగా ఏఐఎస్బి ఉమ్మడి నల్గొండ జిల్లా ప్రధాన కార్యదర్శి. పరంగి రాము, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు. కుర్ర సైదా నాయక్, ఏ ఎఫ్ డి ఎస్ రాష్ట్ర కోశాధికారి. పోతుగంటి కాశి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు. జిల్లా యశ్వంత్, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 27 వేల ప్రభుత్వ పాఠశాలను 4వేలకు కుదించాలని రాష్ట్రప్రభుత్వం ఆలోచనను మానుకోవాలని విద్యాశాఖకు ప్రత్యేకంగా మంత్రిని ఇప్పటివరకు కేటాయించకుండా రాష్ట్ర ముఖ్యమంత్రి అలసత్వం వహించడం అనేది విద్యాశాఖ అని నిర్వీర్యం చేసే ఆలోచనలో భాగమే అని వారు ఆరోపించారు. తక్షణమే విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని అదే విధంగా మధ్యాహ్న భోజనానికి నిధులు పెంచి అక్షయపాత్ర ఇస్కాన్ మన సంస్థను కాకుండా మహిళా సంఘాలకు కేటాయించాలని వారు కోరారు. ఖాళీగా ఉన్న టీచరు ఎంఈఓ డిఈఓ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచి పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ 250 కోట్ల రూపాయలు విడుదల చేయాలని ఇపీ 2020తెలంగాణ రాష్ట్రం అమలు చేయకుండా అసెంబ్లీలో వెంటనే తీర్మానం చేయాలని, రాష్ట్రంలో విద్యార్థి సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలని ఎప్పటి నుంచి ఉన్నటువంటి డిమాండ్ ను ఇప్పుడున్న ప్రభుత్వం తక్షణమే అమలు చేసే విధంగా ఆలోచన చేయాలని ప్రభుత్వ విద్యా సంస్థలను అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని వారు కోరారు. బడ్జెట్ పాఠశాలకు ప్రభుత్వం సహకరించాలని ప్రైవేట్ పాఠశాలలను కేటగిరీలు విభజించి ఫీజులు నిర్ణయించాలని రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుంచి స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ సుమారు 10,500కోట్ల పైగా నిధులు పెండింగ్లో ఉన్నాయన్నారు. ఈ నిధులు విడుదల చేయకపోవడం వలన లక్షల మంది ప్రైవేటు డిగ్రీ పీజీ మరియు ఇంజనీరింగ్ ఇతర ప్రొఫెషనల్ కోర్సులలో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. జీతాలు చెల్లించలేని పరిస్థితిలో విద్యాసంస్థలు యాజమాన్యాలు ఉన్నాయని వాటిని పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం జీవో నెంబర్ 7 8 9 తీసుకువచ్చి ఉపకార వేతనాలను పథకాన్ని ఎత్తివేయాలి అనుకుంటున్నారని దీని ఉపసంహరించికోవాలని చెప్పి ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. విద్యార్థులకు ఉచిత బస్ పాస్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన బంద్ సంపూర్ణంగా విజయవంతమైందని భవిష్యత్తులో ఇప్పుడున్నటువంటి ఈ డిమాండ్లను నెరవేర్చని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమ కార్యచరణ నిర్వహించి ముందుకు వెళ్లడంలో వెనకకు పోమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల ఎస్ ఎఫ్ ఐ నాయకులు. జగన్ లోహి ఝాన్సీ బన్నీ మణి మనోహర్ ఐసబ్ ఎ ఐ ఎస్ బి నాయకులు. పట్టణ ప్రధాన కార్యదర్శి. జాలిల్ బాబా, జిల్లా అధ్యక్షులు. నసీర్, సమీర్, ఉదయకుమార్, ప్రవీణ్, రాంబాబు, కృష్ణ, శ్రీనివాసచారి, ఎ ఐ ఎఫ్ డి ఎస్ నాయకులు. జిల్లా ప్రధాన కార్యదర్శి. వస్కుల భరత్, కిరణ్ కార్తీక్, కళ్యాణ్, ఇసాక్, గణేష్, ఎఐఎస్ఎఫ్ నాయకులు. జిల్లా యాదగిరి, రఫీ, అనిల్, అబ్దుల్ ఖాదర్, సంతోష్, అమాన్, కార్తీక్, రాకేష్, రోష, అరుణ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభకు ప్రోత్సాహం.. మండల టాపర్లకు నగదు బహుమతులు

-ప్రతిభను గుర్తించడం సమాజ బాధ్యత అని పేర్కొన్న కట్లే నరేందర్

వెల్దుర్తిమండల ప్రతినిధి,జులై 10 (తెలంగాణ పత్రిక):



వెల్దుర్తి: కీర్తిశేషులు కట్లె సత్తయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు కట్లే నరేందర్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్దుర్తిలో ప్రతిభావంతులైన విద్యార్థులకు ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. గత విద్యాసంవత్సరం (2025--26) పదో తరగతి వార్షిక పరీక్షల్లో పాఠశాల స్థాయితో పాటు మండల స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచిన ఎ. అక్షయ, ఎన్. మేఘన, ఆర్. లిప్సికలకు శాలువాలు కప్పి, జ్ఞాపికలు, నగదు బహుమతులు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా కట్లే నరేందర్ మాట్లాడుతూ, విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని అన్నారు. కీర్తిశేషులు కట్లె సత్తయ్య ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఏడాది ప్రతిభావంతులైన విద్యార్థులను సన్మానిస్తూ ప్రోత్సాహక కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాంబయ్య మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల కృషితో పాటు తల్లిదండ్రుల సహకారం కూడా ఎంతో కీలకమని పేర్కొన్నారు. ప్రతిభను గుర్తించి సన్మానించడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, మరింత ఉత్సాహం పెంపొందుతుందని అన్నారు. కీర్తిశేషులు కట్లె సత్తయ్య సేవలను స్మరించుకుంటూ, విద్యార్థులను నిరంతరం ప్రోత్సహిస్తున్న కట్లే నరేందర్ సేవాభావాన్ని అభినందించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి గ్రామ సర్పంచ్, ఆదర్శ పాఠశాల ఉపాధ్యాయుల బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం







-పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాల్సి
-మల్లారపు ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ విజయవంతం అయిందని తెలిపారు .ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ, ప్రభుత్వం జూన్ 12 నాటికి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులందరికీ యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ తదితర సౌకర్యాలను అందజేస్తామని ప్రకటించినప్పటికీ, పాఠశాలలు ప్రారంభమై 20 రోజులు గడిచినా ఇప్పటికీ విద్యార్థులకు యూనిఫాంలు పూర్తిస్థాయిలో అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే పాఠ్యపుస్తకాలలో కూడా కొన్ని టైటిల్స్ అందుబాటులో లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో కూడా అనేక సమస్యలు కొనసాగుతున్నాయని, పెరిగిన ధరలకు అనుగుణంగా నిధులు పెంచకపోవడం వల్ల విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడం కష్టంగా మారిందన్నారు. కాబట్టి మధ్యాహ్న భోజన పథకానికి తగిన నిధులు కేటాయించి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యను వ్యాపారంగా మార్చాయని, పుస్తకాలు, నోట్‌బుక్స్, బెల్టులు, టైలు, షూలు, సాక్సులు తదితర వస్తువులను విద్యార్థులపై బలవంతంగా కొనుగోలు చేయిస్తున్నాయని విమర్శించారు. పాఠశాలలకు ఆకర్షణీయమైన పేర్లు జోడించి ప్రచారం చేస్తూ, నర్సరీ స్థాయి నుంచే లక్షలాది రూపాయల ఫీజులను వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజులను నియంత్రించే ప్రత్యేక చట్టాన్ని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా రాష్ట్రంలోని సుమారు 27 వేల ప్రభుత్వ పాఠశాలలను 4 వేల పాఠశాలలుగా కుదించే ప్రతిపాదన ప్రభుత్వ విద్యా వ్యవస్థకు తీవ్ర నష్టం కలిగించే ప్రమాదం ఉందన్నారు. కాబట్టి పాఠశాలల సంఖ్యను తగ్గించకుండా, జనాభా ప్రాతిపదికన కొత్త ప్రభుత్వ పాఠశాలలను ఏర్పాటు చేసి, ఇప్పటికే ఉన్న పాఠశాలలను మరింత బలోపేతం చేయాలని కోరారు. జిల్లాలో అద్దె భవనాల్లో నడుస్తున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాలు మరియు సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని, వాటికి సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల కాకపోవడం వల్ల ముఖ్యంగా ప్రైవేట్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాబట్టి పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్‌లు మరియు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ముబారక్, మహేష్, నిఖిల్, అన్వేష్, రాహుల్, సాయి, శివ, వెన్నెల, అఖిల, స్నేహిత మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# దమ్మపేట ఆర్యవైశ్య మండల అధ్యక్షుడిగా పసుమర్తి రామభద్రం ఏకగ్రీవ ఎన్నిక

తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 10

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండల ఆర్యవైశ్య మహాసభ నూతన కమిటీ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో జరిగాయి. ఈ ఎన్నికల ప్రక్రియను ఆర్యవైశ్య మహాసభ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్ అధ్యక్షతన పారదర్శకంగా నిర్వహించారు.

**నామినేషన్ల ప్రక్రియ.. ఒకే ఒక్క నామినేషన్:**

షెడ్యూల్ ప్రకారం ఉదయం 10:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు మండల అధ్యక్ష పదవికి నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం చేపట్టారు. అయితే, గడువు ముగిసే సమయానికి కేవలం పూర్వ అధ్యక్షుడు పసుమర్తి రామభద్రం మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు.

**ఏకగ్రీవంగా ప్రకటన:**

మండల అధ్యక్ష పదవికి వేరే ఎవరూ పోటీలో లేకపోవడంతో, ఎన్నికల అధికారిగా వ్యవహరించిన దారా యుగంధర్.. పసుమర్తి రామభద్రంను



దమ్మపేట మండల ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారికంగా ప్రకటించారు. రామభద్రం గతంలో అందించిన సేవలను గుర్తించి, సంఘం సభ్యులందరూ ఏకాభిప్రాయంతో ఆయనను మరోసారి ఎన్నుకున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

**శుభాకాంక్షల వెల్లువ:**

రామభద్రం ఏకగ్రీవంగా ఎన్నికవ్వడం పట్ల స్థానిక ఆర్యవైశ్య ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. ఈ నూతన కమిటీ ఎన్నికల కార్యక్రమంలో స్థానిక వాసవి క్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు, మరియు సంఘ బంధువులు పెద్ద సంఖ్యలో పాల్గొని, నూతన అధ్యక్షుడికి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు రామభద్రం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో రెండోసారి బాధ్యతలు అప్పగించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. అందరినీ కలుపుకుంటూ మండలంలో ఆర్యవైశ్య సంఘం బలోపేతానికి, అలాగే సామాజిక సేవా కార్యక్రమాలకు తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

# సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

సమాజ సేవే లక్ష్యంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని బాలనగర్ ప్రాథమిక పాఠశాల, మహాలక్ష్మి వీధి నాలుగో వార్డు ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం విద్యార్థులకు విద్యా సామగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చిన్నారులకు నోట్‌బుక్స్, పలకలు, పెన్సిల్లు, పెన్నులు, స్కూల్ బ్యాగులు అందజేసి వారి విద్యాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, కౌన్సిలర్లు ఇప్పపూల అజయ్, తోటరాజు, కొండ శేఖర్, కోయిల్‌కారి మస్తాన్, గంప మహేష్ హాజరై





ట్రస్ట్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలను అభినందించారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి రూప చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏద్దండి రాజుతో పాటు దూలం భూమేష్ గౌడ్, మల్లాపురం ప్రశాంత్, హరి ప్రసాద్, గొట్టే నవీన్ తదితరులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆనందంగా విద్యా సామగ్రిని స్వీకరించగా, ట్రస్ట్ సభ్యులకు పాఠశాల ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో విద్యాభివృద్ధికి ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శంగా నిలుస్తాయని పలువురు ప్రశంసించారు.

# దళితవాడలను సందర్శించిన తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం 12 కిలోల బియ్యం పంపిణీ, అర్హులందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా బోయిన్పల్లి మండలం విలసాగర్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దళితవాడల సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వారి నుంచి వినతులు స్వీకరించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజాల శ్రీధర్ మాట్లాడుతూ, గ్రామంలోని వ్యవసాయ కూలీలు, పేద కుటుంబాలు, అర్హులైన పలువురికి ఇప్పటికీ కొత్త పెన్షన్లు మంజూరు కాక తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన



హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రజా పంపిణీ వ్యవస్థ (రేషన్) ద్వారా ప్రస్తుతం అందిస్తున్న 6 కిలోల బియ్యం కుటుంబాల అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని పేర్కొన్నారు. ప్రతి వ్యక్తికి 12 కిలోల బియ్యంతో పాటు ఇతర నిత్యావసర వస్తువులను కూడా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా అందించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం తరఫున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గురిజాల శ్రీధర్‌తో పాటు విలసాగర్ గ్రామస్తులు సుంకపాక రాములు, సుంకపాక అంజయ్య, సుంకపాక దేవయ్య, సుంకపాక అశోక్, పొత్తూరు యాదగిరి, బొడ్డు దేవయ్య, దోమకొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి

మాడ్గులపల్లి //నల్గొండ //జూలై 10:(తెలంగాణ పత్రిక):–

మాడుగులపల్లి మండలంలోని అన్ని పాఠశాలల్లో విద్యారంగ సమస్యల పరిష్కారానికి బందు విజయవంతం చేయడం జరిగింది. విద్యారంగ సమస్యల పరిష్కారానికై శుక్రవారం రోజు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ కు డీవైఎఫ్ఐ మద్దతు తెలిపి బందులో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, మండల కార్యదర్శి ఎలిజాల రమేష్ లు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యా శాఖ మంత్రిని కేటాయించాలన్నారు. రాష్ట్రంలో ఉన్న 47వేల ప్రభుత్వ పాఠశాలలను 4వేలకు కుదించాలని రాష్ట్ర ప్రభుత్వం భావించడం సరికాదని అన్నారు. ఒక వైపు



పాఠశాలలు ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా యూనిఫామ్స్ ఇవ్వలేదన్నారు. ప్రతి పాఠశాలల్లో కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయాలని కోరారు. విద్యార్థులకు ఉచిత రవాణా సౌకర్యం కల్పించి అన్ని ప్రాంతాలకు బస్సులను పునరుద్ధరించాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ సంక్షేమ హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందించడం లేదన్నారు. రాష్ట్రంలో గత 6 సంవత్సరాల నుండి స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ సుమారు 10,500కోట్లు వెంటనే విడుదల చేయాలని అన్నారు. అదేవిధంగా ప్రైవేటు విద్యా సంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని అన్నారు. ఫీజు నియంత్రణ చట్టం అమలు చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. కరెంట్ ఇంటర్నెట్,త్రాగు నీరు,వంట షెడ్లు, మరుగుదొడ్లు సౌకర్యం కల్పించాలన్నారు. అన్ని పాఠశాలల్లో ఖాళీగా ఉన్న నాన్ టీచింగ్ మరియు ఇతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనాటి బంద్ కు సహకరించిన ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు ధన్యావాదాలు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించండి

–గ్రామపంచాయతీ పిలుపు

–'మన బడి –– మన బాధ్యత' కార్యక్రమానికి కొదురుపాక గ్రామంలో శ్రీకారం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

గ్రామంలోని ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేసి, నాణ్యమైన విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో కొదురుపాక గ్రామపంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది. అంగన్‌వాడీ, ప్రీ–ప్రైమరీ, ప్రాథమిక పాఠశాల, జెడ్పీహెచ్ఎస్‌లో పిల్లలను చదివిస్తున్న తల్లిదండ్రులకు ప్రభుత్వ పథకాల అమలులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానించింది. గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లో



అనుభవజ్ఞులైన, అర్హత కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని పేర్కొంటూ, ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలను నర్సరీ నుంచి పదో తరగతి వరకు గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని గ్రామపంచాయతీ విజ్ఞప్తి చేసింది. ప్రైవేట్ పాఠశాలల్లో అధిక ఫీజుల కారణంగా తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా ఉండేందుకు, అలాగే ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించి మరింత అభివృద్ధి చేసేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు గ్రామపంచాయతీ తెలిపింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ డా. కత్తేరపాక మంజుల సుధాకర్, ఉపసర్పంచ్ బాలాగోని గోపాల్, ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, పీడీ శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు అన్నాళదాసు లక్ష్మీనారాయణ, నాగుల వంశీ, వర్మ, బాలాగోని అనిల్ పాల్గొన్నారు.

# ఎస్ ఐ ఆర్ సర్వీస్ సెంటర్ ను సందర్శించిన ఉపసర్పంచ్



కామారెడ్డి, జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతిని ధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండల కేంద్రంలోని 96 వ బూత్ మూడవ వార్డు శాంతినగర్ లోని సర్ సెంటరును గ్రామ ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్ సందర్శించడం జరిగింది.దఇట్టి సందర్భంగా వారు సెంటరులో ఉన్న జిపిబి ఎల్ వోతో మాట్లాడుతూ బి ఎల్ వోలు ప్రతీ సెంటరులో ప్రజలకు అందుబాటులో ఉండి వారి వద్ద నుండి భారత ఎన్నికల సంఘం ఇచ్చిన గణన ఫారాన్ని తప్పులు లేకుండా నింపి గడువు సమయం లోపల సేకరించాలని అన్నారు.చాలా చోట్ల బి ఎల్ ఓ లకు ఓటరు జాబితా అందుబాటులో లేదు అని తెలిసిందనిఒకవేళ లేకపోతె తెప్పించుకోవాలని అన్నారు. అలాగే సంబంధిత వార్డు సభ్యులు పాలకుర్తి శేఖర్ మాట్లాడుతూ గ్రామంలో చాలా మంది గణన ఫారంలు మాకు రాలేవాని అంటున్నారని వారికి వెంటనే వచ్చే విధంగా వీ=ా గారు చొరవ చూపాలని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగారపు ఎల్లయ్య,ఐరేని రాజేందర్, కూర సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# SIR ని పక్కడబందిగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ తేజష్ నంద లాల్



మునగాల – ప్రతినిధి, జూలై10, తెలంగాణ పత్రిక

మునగాల మండలం బరాకత్ గూడెం గ్రామంలోని 82 వ బూత్ లో SIR కార్యక్రమాన్ని సూర్యాపేట కలెక్టర్ తేజష్ నంద లాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇచ్చిన గడువులోపు ఎన్యూమరేషన్ పారంలు ఓటరులకి అందించి వారికీ పూర్తి అవగాహన కల్పించి, అర్హత ఉన్న ప్రతి ఓటును సకాలంలో ఆన్లైన్ చేయాలనీ బూత్ లెవెల్ అధికారులకు, బి ఎల్ ఏ లకు సూచించారు. ఓటరు వివరాలు జాగ్రతగా పూరించాలని తెలిపారు. మండలంలో జరుగుతున్న ూ×= కార్యక్రమం గురించి మండల తహశీల్దార్ సరిత నీ అడిగి తెలుసుకున్నారు. ూ×= కార్యక్రమాన్ని మండలంలో పక్కడబందిగా నిర్వహించటానికి సిబ్బంది పూర్తి స్థాయిలో పనిచేస్తున్నారని, గడువు కంటే ముందే ఆన్లైన్ ప్రక్రియనిపూర్తి చేస్తామని తెలియజేశారు. ఓటర్లు బిఎల్ఓ లకు సహకరించి ఫారాలను సకాలంలో అందించాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీఓ సూర్యనారాయణ, ఏంపిడిఓ రమేష్ దిన్ దయాల్ , ఆర్ఐ రామారావు, కార్యదర్శి పవన్, గోపినాథ్, రాయిరాల సుమన్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య నివారణకు సర్పంచ్ లు కృషి చేయాలి

–జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. వెంకటేశ్వరు



ముధోల్: 10జూలై(తెలంగాణ పత్రిక)

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు సర్పంచ్ లు కృషి చేయాలని నిర్మల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం ముధోల్ మండలంలోని తరోడ రైతు వేదికలో గ్రామ పంచా యతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళిక లపై ముధోల్ , తానుర్, బాసర, మండలాల సర్పంచులు, పంచా యితీ కార్యదర్శులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్ట ర్ మాట్లాడుతూ..సర్పంచులు, అధికారులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల అభివృద్ధి జరుగు తుందన్నారు.సర్పంచ్ లకు గ్రామ పరిపాలన అంశాలపై స్పష్టమైన అవగాహన ఉండాలని పేర్కొన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. పారిశుద్ధ్యం లోపించకుండా గ్రామాల్లో చెత్త సేకరణ అంశంపై ప్రత్యేక పర్యవేక్షణ ఉంచాలన్నారు. తడి, పొడి చెత్తలను వేరువేరుగా సేకరించాలన్నారు.గ్రామాల అభి వృద్ధికి ప్రతి సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అంకితభావంతో పనిచేయాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి,ముధోల్ ,తానుర్ ,బాసర ఎంపీడీవోలు లవ కూమార్, దేవేందర్ రెడ్డి,ఎంపీవోలు శివ కుమార్, అమీర్ ఖాన్,గంగా సింగ్, వివిధ శాఖల అధికారులు, సర్పం చ్ లు,కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళికపై సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ

-కామారెడ్డి డివిసోన్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి, జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





తెలంగాణ ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల సమగ్ర అభివృద్ధి ప్రణాళికను సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా జిల్లాలోని మూడు డివిజన్ కేంద్రాలలో సంబంధిత గ్రామ సర్పంచులు కార్యదర్శులకు ఈరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించడం జరిగింది కామారెడ్డి మున్సిపల్ కళాభారతి ఆధ్వర్యంలో కామారెడ్డి డివిజన్ సంబంధించినటువంటి సర్పంచులు మరియు పంచాయతీ శిక్షణ శిబిరానికి జిల్లా కలెక్టర్ హాజరై సర్పంచ్లను కార్యదర్శిని ఉద్దేశించి కింది విధంగా ప్రసంగించినా రు సర్పంచ్‌లు మరియు పంచాయతీ కార్యదర్శులకు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ తెలిపారు. కళాభారతి ఆడిటోరియం లో శుక్రవారం జరిగిన శిక్షణ తరగతులలో కామారెడ్డి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ సమగ్ర అభివృద్ధి ప్రణాళికను 2026-27,2027-28,2028-29 సంవత్సరాల కొరకు ప్రజలను , పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి అధికారుల భాగస్వామ్యముతో తయారు చేయాలి గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించడం, నిధుల పారదర్శక వినియోగం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలుపై ఈ శిక్షణలో వివరణాత్మకంగా అవగాహన కల్పించనున్నామని కలెక్టర్ తెలిపారు. "గ్రామ పంచాయతీయే గ్రామీణాభివృద్ధికి మూలం. సర్పంచ్‌లు, కార్యదర్శులు సమన్వయంతో పనిచేసి, ప్రతి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మనపై ఉంది. శిక్షణలో చెప్పే అంశాలను క్షేత్రస్థాయిలో ఖచ్చితంగా అమలు చేయాలి" అని కలెక్టర్ సూచించారు. పథకమును ఉపయోగించి పలు రకాల అభివృద్ధి పనులు చేపట్టాలి 16 వ ఆర్థిక సంఘం నిధులు వినియగం,మరియు ప్రణాళిక పారదర్శకంగా ఉండాలి అని తెలిపిన రు గ్రామపంచాయితీలు తమ స్వంత ఆదాయమును పెంచుకుని 16 వ ఆర్ధిక సంఘము నుండి 10% పెర్ఫార్మన్స్ గ్రాంటు పొందాలి మొదటి విడత ఇందిరమ్మ యిండ్లు లో రాష్ట్రం మొదటి 10 స్థానంలో నిలిచిందని మారుతూ రెండవ విడత జిల్లాగా మార్చుటకు సర్పంచులు సహకరించాలి బడిబాట లో రాష్ట్రం 4 స్థానంలో ఉందని మొదటి స్థానంలో తీసుకురావడానికి జిల్లాలోని సమస్త సర్పంచులు కురిచేసి ప్రభుత్వ పాఠశాలల్లో నవోదయ సంఖ్యను పెంచాలని కోరడం జరిగింద ఈ శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం, కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. జిల్లాలోని అన్ని గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గిరి. డిప్యూటీ కలెక్టర్ రవితేజ. డిపిఓ మురళి. డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. డి ఎల్ పి శీ శ్రీనివాస్. ఎంపీడీవో జిల్లా అధికారులు సర్పంచులు పంచాయతీ సెక్రెటరీపాల్గొన్నారు.

# పి ఆర్ సి నీ వెంటనే ప్రకటించాలి

-టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిమాండ్

కామారెడ్డి, జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా గర్గుల్ ఉన్నంత పాఠశాలలో నిర్వహించిన మూడు రోజుల హిందీ భాష శిక్షణ కేంద్రంలో భోజన విరమణ సమయంలో హిందీ భాషా పండితులందరూ నిరసన తెలిపారు.పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని హెల్త్ కార్డులు తొందరగా ఇవ్వాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ ప్రవేశపెట్టాలని, 2003 డిఎస్సి అభ్యర్థులకు వెంటనే పాత పెన్షన్ అమలు చేయాలని, 317 ఉపాధ్యాయులకు తమ సొంత జిల్లాకి వెళ్లేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం డిమాండ్ చేశారు కామారెడ్డి మండలం గర్గుల్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మూడు రోజుల హిందీ భాషా శిక్షణ కేంద్రంలో భోజన విరామ సమయంలో హిందీ భాషా పండితులందరూ నిరసన తెలిపారు ఈ సందర్భంగా టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం మాట్లాడుతూ హిందీ భాష టెట్ విషయంలో సంబంధం లేని సబ్జెక్టు సోషల్ వల్ల హిందీ భాషా పండితులు క్వాలిఫై కాలేకపోతున్నారని సంబంధంలేని సోషల్ ఉండము భాషా పండితులకు తీరని సమస్యగా మారిందని ప్రభుత్వం వెంటనే ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ పరీక్ష నుంచి మినహాయింపు ఇవ్వాలని వారు కోరారు అలాగే పాఠశాలలను ఎత్తివేస్తున్నామంటూ ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలు ఉపాధ్యాయులు విద్యారంగంలో ఆందోళన కలిగిస్తున్నదని ఇలాంటి ఆలోచనలను ప్రభుత్వం మానుకోవాలని తెలిపారు పి ఆర్ సి ని వెంటనే ప్రకటించాలని టి పి టి ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసన కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతల లింగం సదాశివనగర్ మండలం అధ్యక్షులు మహమ్మద్ లియాస్ ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, గాంధారి మండల అధ్యక్షులు జ్ఞానేశ్వర్, రాష్ట్రీయ పండిత పరిషత్ కామారెడ్డి జిల్లా బాధ్యులు వంశీ ధర్ హిందీ ఫోరం జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు ఇంద్ర శేఖర్. సహింద్రనాథ్ ఏడు మండలాల హిందీభాషాప ండితులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరు తప్పనిసరిగా పాల్గొనాలి

-ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి , జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రజాస్వామ్య పరిరక్షణలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత కీలకమైనదని తెలంగాణ ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ పేర్కొన్నారు. శుక్రవారం జుమ్మా నమాజ్ అనంతరం బిలాల్ మజీద్ లో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ. ప్రతి అర్హ ఓటరు తప్పనిసరిగా ఎస్ఐఆర్ ప్రక్రియలో పాల్గొని ఓటరు జాబితాలో తమ వివరాలను నమోదు చేసుకోవడం లేదా ధృవీకరించుకోవడం ద్వారా ఓటు హక్కును పరిరక్షించుకోవాలని పిలుపునిచ్చారు. ఓటరు జాబితాను పూర్తిగా పారదర్శకంగా, తప్పులు లేకుండా రూపొందించేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక సవరణ కార్యక్రమానికి ప్రజలంతా సహకరించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి పౌరుడి భాగస్వామ్యం అవసరమని, ఓటు హక్కు రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో సక్రమంగా ఉందో లేదో వెంటనే పరిశీలించుకోవాలని, ఏవైనా తప్పులు ఉంటే సరిదిద్దించుకోవాలని సూచించారు. కొత్తగా అర్హత పొందిన వారు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, అవసరమైన పత్రాలను సమర్పించి నమోదు, సవరణ, ధృవీకరణ ప్రక్రియను ఆలస్యం చేయకుండా పూర్తి చేసుకోవాలని కోరారు. ఎస్ఐఆర్ ప్రక్రియపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, సామాజిక సంస్థలు, కార్యకర్తలందరి బాధ్యత అని షబ్బీర్ అలీ అన్నారు. గ్రామాలు, వార్డులు, కాలనీల స్థాయిలో ప్రచారం నిర్వహించి ఒక్క అర్హ ఓటరు కూడా నమోదు కాకుండా మిగిలిపోకుండా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు తన ఓటు హక్కును పరిరక్షించుకుంటూ ఎస్ఐఆర్ ప్రక్రియలో చురుకుగా పాల్గొని ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ (ఆర్డీవో) డీవై గిరి, ఎమ్మార్వో హిమబిందు, మున్సిపల్ చైర్‌పర్సన్ ఇప్ప ఉమా శ్రీనివాస్, కామారెడ్డి టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఐరేని సందీప్, మండల అధ్యక్షులు రాజగౌడ్, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేదలకు గొప్ప వరం సీఎం సహాయనిది

-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు నాగరాజ్ గౌడ్

కామారెడ్డి ,జులై10 ,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



పేదలకు గొప్ప వరం సీఎం సహాయ నిధి అని కామారెడ్డిజిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ అన్నారు. శుక్రవారం రోజున మండలంలోని మాందాపూర్ గ్రామానికి చెందిన పెద్దమ్మల అశోక్ కొద్ది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి కాగా వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ సహకారంతో సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్,గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి 52,000 రూపాయల చెక్కును ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఆదేశాల మేరకు బాధితుని ఇంటికి వెళ్ళి అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల విషయంలో నేరుగా బాదితులకు ఇంటివద్దనే చెక్ అందించాలని నూతన ఒరవడికి షబ్బీర్ అలీ శ్రీకారం చుట్టారని ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మాకు సీఎం సహాయ నిధి చెక్కు గొప్ప వరమని మా ఇంటికే వచ్చి చెక్ అందించడం పట్ల సీఎం రేవంత్ రెడ్డికి,ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీకి,కాంగ్రెస్ నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రోడ్డ రాజు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పెద్ద రాజిరెడ్డి, చింతకుంట రాజు రెడ్డి, రంగు శ్రీనివాస్, చింతర్ల రాజిరెడ్డి,బొంద శివ, శ్యామ్ లాల్ , వడ్ల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహాది శుభకార్యాలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ ప్రతినిధి// జులై 10:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గం వ్యాప్తంగా పలు గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో నిర్వహించిన వివాహాది శుభకార్యాలలో మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించి వారి వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో, ప్రేమాభిమానాలతో ఆయురారోగ్యాలు, అష్ట ఐశ్వర్యాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు. శుభకార్యాలకు హాజరైన పెద్దలు కుటుంబ సభ్యులు బంధుమిత్రులతో ఆప్యాయంగా పలకరించి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సుఖదుఃఖాల్లో ఎల్లప్పుడూ భాగస్వామిగా ఉంటానని, ప్రజల ఆప్యాయత తనకు మరింత బాధ్యతను పెంచుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమాలలో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## నక్ష సర్వే పకడ్బందీగా పూర్తి చేయండి

-ప్రతి ఇంటి వివరాలు పక్కాగా నమోదు చేయాల్ని
-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్న్
-వేములవాడలో నక్ష సర్వే పరిశీలన్న



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

నక్ష సర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.వేములవాడ పట్టణంలో రోవర్ యంత్రంతో నక్ష సర్వే కొనసాగుతుండగా శుక్రవారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఒక ఇంటి చుట్టు కొలతలు ట్యాబ్ లో ఎంట్రీ అవుతున్న విధానాన్ని పరిశీలించి.. వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నక్ష సర్వేతో ప్రతి ఇంటికి సంబంధించిన పూర్తి విస్తీర్ణం వివరాలు పక్కాగా నమోదు అవుతాయని వెల్లడించారు. మున్సిపల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులు సంయుక్తంగా సర్వేను పూర్తి చేయాలని సూచించారు. త్వరలోనే వేములవాడ పట్టణానికి సంబంధించిన నక్ష సిద్ధం అవుతుందని తెలిపారు.పరిశీలనలో ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, మున్సిపల్ కమిషనర్ లోకేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడీ శ్రీనివాస్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ఓటరు ఫారాలు నింపడంలో గ్రామ ప్రజలకు సహకారం

-వార్డు సభ్యుడు నరెడ్ల గౌతమ్ రెడ్డి



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్--2026) కార్యక్రమంలో భాగంగా తిప్పయిపల్లి గ్రామపంచాయతీలో గ్రామ ప్రజలకు వార్డు సభ్యుడు, కొడిమ్యాల మండల కాంగ్రెస్ నాయకుడు నరెడ్ల గౌతమ్ రెడ్డి సహాయం అందించారు.చొప్పదండి ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు ఓటరు ఫారాలను ఎలాంటి తప్పులు లేకుండా నింపించి, వాటిని సంబంధిత బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓలు) అందజేశారు.ఈ సందర్భంగా గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ, ఓటర్లు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఫారాలు నింపడంలో సందేహాలు ఉంటే స్థానిక బీఎల్ఓలు లేదా కాంగ్రెస్ పార్టీ బూత్ లెవల్ ఏజెంట్లను సంప్రదించాలని సూచించారు. అలాగే, ఓటీపీ పేరుతో ఎవరైనా ఫోన్ చేసి వివరాలు అడిగితే ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీని ఎవరికీ చెప్పొద్దని ప్రజలకు హెచ్చరించారు. అలాంటి కాల్స్ వచ్చిన వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని, లేకపోతే సైబర్ నేరగాళ్ల మోసాలకు గురయ్యే ప్రమాదం ఉందని తెలిపారు. ప్రజలు అప్రమత్తంగా ఉండి వ్యక్తిగత వివరాలు, ఓటీపీలను ఎవరికీ వెల్లడించవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వర్షాల కోసం ఆకాశం వైపు రైతు చూపులు...
# ట్యాంకర్‌తో మొక్కలకు ప్రాణం పోస్తున్న అన్నదాత

నంగునూరు, జూలై 10(తెలంగాణ పత్రిక):

వర్షాకాలం ప్రారంభమై దాదాపు 40 రోజులు గడిచినా ఆశించిన స్థాయిలో వర్షాలు కురవకపోవడంతో రైతాంగం తీవ్ర ఆందోళనలో ఉంది. ఎల్‌నీనో ప్రభావంతో వర్షాలు ఆలస్యమవడంతో ఇప్పటికే సాగు చేసిన పంటలను కాపాడుకోవడం రైతులకు పెను సవాల్‌గా మారింది. ఒకవైపు ఎండ తీవ్రత, మరోవైపు నీటి కొరతతో వ్యవసాయం సంక్షోభంలో చిక్కుకుంది. సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలం ఘనపూర్ గ్రామానికి చెందిన రైతు రాగుల మల్లేశం మూడున్నర ఎకరాల్లో వర్షాధార పంట సాగు చేయాలని నిర్ణయించి, నీటి వసతి లేకపోయినా వర్షాలపై నమ్మకంతో



ఆంధ్రప్రదేశ్ నుంచి సుమారు 4 వేల నీలగిరి మొక్కలను తెప్పించి వారం రోజుల క్రితం నాటారు. మొక్కలు నాటిన తర్వాత వర్షం జాడ లేకపోవడంతో అవి ఎండిపోతున్న పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టిన రైతు, పంటను కాపాడుకునేందుకు వాటర్ ట్యాంకర్‌తో నీటిని తరలించి ఒక్కో మొక్కకు ప్రాణం పోస్తున్నారు. రోజురోజుకూ ట్యాంకర్ ఖర్చులు పెరుగుతుండటంతో రైతుపై అదనపు ఆర్థిక భారం పడుతోంది. "వర్షాలు వస్తాయనే ఆశతో పంట వేశాం. ఇప్పుడు ట్యాంకర్ నీటితో మొక్కలను బతికిస్తున్నాం. ఇంకొన్ని రోజులు కూడా వర్షాలు పడకపోతే మొత్తం పంట నష్టపోయే ప్రమాదం ఉంది" అని రైతు రాగుల మల్లేశం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం నంగునూర్ మండలంలోని అనేక గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. వర్షాధార వ్యవసాయం చేసే రైతులు ఆకాశం వైపు ఆశగా ఎదురుచూస్తుండగా, త్వరలోనే విస్తారంగా వర్షాలు కురిసి అన్నదాత కష్టాలు తీరాలని రైతాంగం కోరుకుంటోంది.

## సర్ కార్యక్రమంలో పార్టీ నాయకులంత కలిసి సమన్వయంతో పనిచేయాలి

-భాస్కర్ రావు

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 10:(తెలంగాణ పత్రిక):-

సర్ కార్యక్రమంలో భాగంగా మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులకు సంబంధించిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్ లు బిఆర్ఎస్ పార్టీ తరఫున పనిచేస్తున్న బిఎల్ఎ లతో మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, మిర్యాలగూడ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్ నల్లమోతు భాస్కర్ రావు ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్ ప్రక్రియలో పార్టీ నాయకులు, బిఎల్ఎ లు పూర్తి అప్రమత్తంగా ఉండి ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా పనిచేయాలని సూచించారు. ప్రతి వార్డులో ఓటరు జాబితాలను క్షుణ్ణంగా పరిశీలిస్తూ, అర్హులైన ఓటర్ల పేర్లు తొలగిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైన అభ్యంతరాలు, దరఖాస్తులను ఎన్నికల సంఘం నిబంధనల మేరకు






సకాలంలో సమర్పించాలని తెలిపారు. అలాగే పార్టీ నాయకులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ప్రతి వార్డులో పార్టీ శ్రేణులను చైతన్యపరిచి సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వారికి అవసరమైన సహాయం అందించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎండి.ఇలియాస్ ఖాన్, ఎండి.మగ్దుం పాషా, ఎండి.మాజీద్, గుడిసె దుర్గా ప్రసాద్, దైద సత్యం, కోల రామస్వామి, చిట్టిపోలు వెంకటేశ్వర్లు, గంగుల బిక్షం యాదవ్, సందేషి అంజన్ రాజు, తిరంశెట్టి కోటేశ్వర రావు, మద్రి అంజిబాబు, వడ్డేపల్లి శ్రీనివాస్, పెండ్యాల పద్మ, షహనాజ్ బేగం, పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, గణేష్, ఎండి.షోయబ్, కోదాటి రమా, పెరుమాళ్ళ ధనమ్మ, నక్క సంధ్య, ధూళిపాల కళావతి, ఆయిల వెంకన్న, ఎస్.శ్రీనివాస్, రామవాత్ చంటి, భూక్య రాంబాబు, వెంకట రాములు,నునే రవి కుమార్, శ్రావణ్ రెడ్డి,అశోక్, అయోధ్య, ఈశ్వర్ చారి, ఎక్క మనిదీప్, వల్లపట్ల వినోద్,కిరణ్, నేరెళ్ళ రవి, నేరెళ్ళ శివ, కూరపాటి సాంబశివ రావు, పందిరి వేణు, కనకయ్య, దైద వెంకటేష్, శ్రినాద్, రుక్షాన, దోనేటి సైదులు,దశ్రు నాయక్, అరుణ్ కుమార్, అసిం, ముకేష్ చౌదరి, సిరాజ్, మిర్యాలగూడ పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జ్‌లు, బిఎల్ఎ లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి:
## భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ

-ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్‌ను గడువులోగా పూర్తి చేయాలని ఆదేశం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం సీనియర్ డిప్యూటీ ఎలక్షన్ కమిషనర్ పవన్ కుమార్ శర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఢిల్లీ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) సుదర్శన్ రెడ్డి, అన్ని జిల్లాల కలెక్టర్లతో కలిసి ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఫారాల పంపిణీ, డిజిటలైజేషన్ పురోగతిపై సమీక్షించిన పవన్ కుమార్ శర్మ, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, వికారాబాద్ జిల్లాల్లో పనుల వేగాన్ని మరింత పెంచాలని సూచించారు. ఉత్తమ పనితీరు కనబరుస్తున్న జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి, వారు






అనుసరిస్తున్న విధానాలను తెలుసుకున్నారు. బూత్ లెవల్ అధికారులు (బీఎల్ఓలు)తో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ప్రక్రియను వేగవంతం చేయాలని, పనితీరులో వెనుకబడిన బీఎల్ఓలకు సహాయకులను నియమించి గడువులోగా ఫారాల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, ప్రతి బీఎల్ఓకు నిర్దిష్ట లక్ష్యాలు నిర్ధారించి వాటి అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గ్రామాలు, మున్సిపాలిటీ పరిధిలో హెల్ప్ డెస్క్‌లు ఏర్పాటు చేసి ఓటర్లకు ఫారాలు నింపడంలో సహాయం అందించాలని, వివరాలను కచ్చితంగా నమోదు చేయించాలని అధికారులకు ఆదేశించారు. ప్రణాళిక ప్రకారం ముందుకు సాగి ఎస్ఐఆర్ లక్ష్యాన్ని సకాలంలో పూర్తి చేయాలని సూచించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, ప్రొబేషనరీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత, ఏఈఆర్వోలు మహేష్, జయంత్, కలెక్టరేట్ పర్యవేక్షకులు ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడలో చౌరస్తాలు పునరుద్ధరించాలి

-ప్రజలకు ఇబ్బందులు కలిగించే యూ-టర్న్‌లను వెంటనే తొలగించాలి

-సామాజిక కార్యకర్త యండి. అంజద్

మిర్యాలగూడ ప్రతినిధి//జులై 10:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ పట్టణం గుండా వెళ్లే కోదాడ--జడ్చర్ల జాతీయ నాలుగు లేన్ల రహదారి నిర్మాణంలో భాగంగా ప్రధాన చౌరస్తాలను మూసివేసి డివైడర్లు నిర్మించడం వల్ల పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నాలుగు దారులు కలిసే ప్రధాన కూడళ్లను యథాతథంగా చౌరస్తాలుగా కొనసాగించకుండా, అవసరం లేని ప్రాంతాల్లో యూ-టర్న్‌లు ఏర్పాటు చేయడం ప్రజలకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. దీంతో ద్విచక్ర వాహనాలు, కార్లు, లారీలు, స్కూల్ బస్సులు, అత్యవసర సేవల వాహనాలు అనవసరంగా ఎక్కువ దూరం ప్రయాణించాల్సి వస్తోంది. ఫలితంగా సమయం, ఇంధనం వృథా కావడంతో పాటు ట్రాఫిక్ రద్దీ పెరిగి రోడ్డు ప్రమాదాల ప్రమాదం కూడా



అధికమవుతోంది. ముఖ్యంగా కాలినడకన వెళ్లే పాదచారులు, వృద్ధులు, మహిళలు, విద్యార్థులు, చిన్నారులు రోడ్లు దాటేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చోట సురక్షిత పాదచారుల క్రాసింగ్‌లు ఏర్పాటు చేయడం అత్యవసరం. ప్రజల విజ్ఞప్తులు, నిరసనలు కొనసాగుతున్నప్పటికీ అధికారులు చౌరస్తాలను పునరుద్ధరించే చర్యలు చేపట్టకుండా ఇప్పటికే ఉన్న డివైడర్ల ఎత్తును మరింత పెంచడం స్థానికులను తీవ్ర నిరాశకు గురి చేసింది. ప్రజా ప్రయోజనాల కోసం నిర్మించే రహదారులు ప్రజలకు సౌకర్యాన్ని కల్పించేలా ఉండాలి తప్ప, ఇబ్బందులు సృష్టించేలా ఉండకూడదు. సంబంధిత జాతీయ రహదారి అధికారులు వెంటనే స్పందించి ప్రధాన కూడళ్లను తిరిగి చౌరస్తాలుగా ఏర్పాటు చేయాలి. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్న అనవసర యూ-టర్న్‌లను తొలగించాలి. అవసరమైన చోట సురక్షిత పాదచారుల క్రాసింగ్‌లు ఏర్పాటు చేయాలి. ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల భద్రత, సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణమే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త యండి. అంజద్ డిమాండ్ చేశారు.

## ఉపాధ్యాయులు ఆధునిక విద్యా బోధనలు అలవర్చుకోవాలి

-అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత




జగిత్యాల జులై 10 తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి

ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్సీ ఉపయోగించుకొని ఉపాధ్యాయులు ఉత్తమమైనటువంటి విద్యార్థులను ఉత్తమ ఫలితాలు దిశగా బోధన జరపాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ బిఎస్ లతా అన్నారు. ఓల్డ్ హైస్కూల్ జగిత్యాలలో గత మూడు రోజులుగా నడుస్తున్న జిల్లాస్థాయి ఇంటిగ్రేటెడ్ టీచర్స్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ముగింపు సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో ప్రైవేటు పాఠశాల నుండి ఎక్కువ సంఖ్యలో విద్యార్థులను ప్రభుత్వ బడుల్లో చేర్పినందుకు ఉపాధ్యాయులను అభినందించారు. మూసివేయబడిన పాఠశాలలను పున ప్రారంభించినందుకు అభినందించారు తరగతి గది బోధనతోపాటు ఐఐటి ఫౌండేషన్ పిల్లలను పెంపొందించేలా బోధనలు జరపాలని దీనికి ఖాన్ అకాడమీ,శిక్ష కో పైలట్ తెలంగాణ డాట్ కం వెబ్సైట్ ద్వారా పాఠ్యప్రణాలు రూపొందించడం విద్యార్థులకు ప్రశ్నాపత్రం, అసైన్మెంట్ ఇస్తూ వారిని నిష్ణాతులు గా తయారుచేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా అకాడమీ అధికారి చంద్రశేఖర్ రెడ్డి,రిసోర్స్ పర్సన్స్ పరమేశ్వర్,రాజ్ కుమార్, జగదీశ్వర్,లక్ష్మణ్,పిఆర్టియు టి ఎస్ జిల్లా అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు,వూటూరి హరీష్,తపస్సు రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి వీర్లమల వెంకట్,రమణారావు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## గాలిపెల్లిలో గ్రామ దేవతలకు జలాభిషేకం



ఇల్లంతకుంట, జూలై 10 తెలంగాణ పత్రిక

ఇల్లంతకుంట మండలం గాలిపెల్లి గ్రామంలో వర్షాలు కురవాలని గ్రామ సర్పంచ్ బద్దం శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో వర్షాలు ఆలస్యం కావడంతో పంటలు ఎండిపోతున్నాయని ఆందోళన చెందిన రైతులు, గ్రామస్థుల కోరిక మేరకు సర్పంచ్ ఆధ్వర్యంలో గ్రామ దేవతల విగ్రహాలకు జలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో , గ్రామ పెద్దలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు,

## కోటగిరిలో సర్ సర్వే లో బిఆర్ఎస్ నేతలు



కోటగిరి తెలంగాణ పత్రిక జులై 10.

కోటగిరి మండల కేంద్రంలో సర్ ప్రత్యేక సర్వే లో శుక్రవారం బి.ఆర్.ఎస్ నేతలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని రచ్చ గల్లీలో 37వ. బూతు లో సర్వేలో పాల్గొన్నారు. సర్వే ఫారంలను నింపి ప్రజలకు అవగాహన కల్పించారు .సర్వేలో కావలసిన ఓటరు గుర్తింపు కార్డులు ఆధార్ కార్డులు పాస్ ఫోటో సైజ్ ఫోటోలను అతికించి సర్వే పారాలను నింపారు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు సర్ సర్వేలో పాల్గొని ప్రజలకు సహకరించాలి అని మండల బిఆర్ఎస్ నాయకులు తెల్ల రవికుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వడ్ల ఉమాకాంత్ వడ్ల విజయ్ బి ఎల్ ఓ పత్తి రాజు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోటగిరి తెలంగాణ పత్రిక జులై 10.

కోటగిరి పోలీసులు శుక్రవారం తెల్లవారుజామున ఎస్సై జి.శ్రీనివాస్ ఆదేశాల మేరకు చెక్పోస్ట్ వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా అక్రమ ఇసుక తో వస్తున్న జాన్డీర్ ట్రాక్టర్ నెంబర్ టీజి 167251 అనే ట్రాక్టర్, టిజి 16-7060 ట్రాలీ నెంబర్ కలిగిన వాహనం ఆపి తానిఖీలు నిర్వహిస్తుండగా ఎటువంటి వాహన పత్రాలు లేనందున అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టుకోవడం జరిగిందని కోటగిరి ఎస్సై జి. శ్రీనివాస్ తెలిపారు .అక్రమ రవాణా చేపట్టిన ట్రాక్టర్ యజమానులకు డ్రైవర్ల పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. డ్రైవర్ మేత్రి శంకర్, ట్రాక్టర్ యజమాని మేత్రి భూమయ్య పోతంగల్ మంజీరా నది నుండి అక్రమ ఇసుక రవాణా తరలిస్తుండగా పట్టుకొని వారిపై కేసు నమోదు చేయడం జరిగిందని కోటగిరి ఎస్సై జి శ్రీనివాస్ తెలిపారు..

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## ఈ.వీ.ఎం గోదాము తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్




జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 10

సాధారణ తనిఖీ లో భాగంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ దరూర్ క్యాంప్ లో ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రతినెల ఈవీఎం లను తనిఖీ చేయడం జరుగుతుందని గోడౌన్ లోని యంత్రాల భద్రత, సిసి కెమెరాల పనితీరు, సాంకేతికపరమైన అంశాలను సమగ్రంగా పరిశీలించడం జరిగిందని తెలిపారు.గోదాము వద్ద ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన భద్రత ఉండాలని, నిత్యం అప్రమత్తతతో పర్యవేక్షించాలని సిబ్బందికి సూచించారు.ఈ పర్యవేక్షణలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల అర్బన్ ఎమ్మార్వో రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## తొమ్మిది రోజుల్లో రూ.తొమ్మిది వేల కోట్లు

-రైతుల ఖాతాల్లో జమ చేసిన ప్రజా ప్రభుత్వం
-రైతు సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

నంగునూరు, జూలై 10(తెలంగాణ పత్రిక):

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ రైతు భరోసా పథకం కింద కేవలం తొమ్మిది రోజుల్లోనే రూ.తొమ్మిది వేల కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం హర్షణీయమని సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు యండి ఇమ్రాన్ ఒక ప్రకటనలో అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతుకు పెట్టుబడి భారం తగ్గించి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వరుసగా రైతు అనుకూల నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. రైతు భరోసా నిధులను వేగంగా విడుదల చేయడం ప్రభుత్వానికి రైతుల పట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ, ఉచిత విద్యుత్, రైతు భరోసా, పంటలకు గిట్టుబాటు ధర, సన్న వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ వంటి పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తోందని తెలిపారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, రైతు అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అనే నమ్మకంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి రైతు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తూ వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ప్రశంసనీయమని యండి ఇమ్రాన్ పేర్కొన్నారు. రైతుల శ్రేయస్సు కోసం ఇదే విధంగా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో రైతులకు లాభదాయకం

– ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్




చిన్నకోడూరు/ సిద్దిపేట, జూలై 10 (తెలంగాణ పత్రిక):

రైతులు ఇతర పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగుపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని ఏఎంసీ చైర్మన్ మీసం మహేందర్ యాదవ్ అన్నారు. జిల్లా ఇంచార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి, రాష్ట్ర నాయకులు మైనంపల్లి హన్మంతరావు ఆదేశాల మేరకు శుక్రవారం చిన్నకోడూరులో మెగా ప్లాంటేషన్ కార్యక్రమంలో భాగంగా రైతు పొలంలో ఆయిల్ పామ్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగుతో దీర్ఘకాలిక నికర ఆదాయం వస్తుందన్నారు. దీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే ఆయిల్ పామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలన్నారు. ఆయిల్ పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వం సబ్సిడీ ఇచ్చి ప్రోత్సహిస్తుందన్నారు. మొక్కను ఒక్కసారి నాటి మూడేళ్ల సంరక్షిస్తే 30 ఏళ్ల వరకు దిగుబడి వస్తుందన్నారు. ఈ పంటకు కోతుల బెడద, పందుల బెడద ఉండదన్నారు. తగిన రక్షణ వలయం ఉంటే అంతర పంటలుగా కూరగాయలు, మొక్కజొన్న వంటివి సాగు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఓ జయంత్ కుమార్, కాంగ్రెస్ నాయకులు రాజేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి పర్శురాములు, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కొమ్ము ప్రశాంత్, నక్క రాజు, ఉడుతా జయంత్,నాయకులు బత్తిని గణేష్, మంకాళి యాదగిరి, మేడిపల్లి శ్రీకాంత్,గొట్టిపర్తి చందు ఉద్యాన అధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద క్షతగాత్రులను పరామర్శించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-మెరుగైన వైద్యం, పండ్లు, పోషకాహారం అందించాలని ఆదేశం

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, జూలై 10, తెలంగాణ పత్రిక

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మండలం అనుపురం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి జిల్లా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ శుక్రవారం పరామర్శించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 10 మంది క్షతగాత్రుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న కలెక్టర్, వారు ఏ గ్రామానికి చెందినవారు, ఎక్కడికి పనికి వెళ్తున్న సమయంలో ప్రమాదం జరిగిందనే వివరాలను తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో మాట్లాడి బాధితులకు అందుతున్న వైద్య సేవలపై సమీక్షించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం, అవసరమైన మందులు, పండ్లు, చపాతీలు, ఇతర పోషకాహారం



అందించాలని, వారి ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని వైద్యులను ఆదేశించారు.బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆరోగ్యం మెరుగుపడిన వారిని వారి బంధువుల సమక్షంలో స్వగ్రామాలకు పంపేలా



చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య & ఆరోగ్య అధికారి డా. ఏంజెలా ఆల్ఫ్రెడ్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి పర్యవేక్షకులు ప్రవీణ్, తహసీల్దార్ మహేష్, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## నేడు ప్రపంచ జనాభా దినోత్సవం

-లెక్చరర్ ఉమాశేషారావుదవైద్య

కామారెడ్డి ,జూలై 10,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం ప్రతి సంత్సరం జూలై 11 వ తేదీన ప్రపంచ జనా భా దినోత్స వాన్నిజరుపుకుంటారు. 1989లోయూ ఎన్.ఓ.దీన్నిప్రకటించింది.ప్రపంచజనాభాపెరుగుదల దానిప్రభావాలు,జనాభా నియం త్రణ అవసరం ప్రజల్లో అ వగహనకల్పిం చడం దీని ప్రధానఉద్దేశ్యం.ప్రపంచ జనాభా వేగంగా పెరుగు తున్న వల్ల అనేక సమ స్యలుఉత్పన్నమవుతున్నాయి. ఆహారము నీ రు నివాసంఆరోగ్యసేవలు వంటి ప్రాథమిక అవసరా లఅవసరంపెరుగుతుంది. ముఖ్యంగా అభివృద్ధి చెం దిన దేశాల్లో నిరుద్యోగం పేదరికం విద్యాలాంటి ప్రధానోపాలు తీవ్రంగా కనిపిస్తున్నాయి.జనాభా పెరుగుదలవల్లపర్యావరణం పై కూడా ప్రతికూల ప్రభావం పడుతుంది.అడ వుల నరికివేత కాలుష్యం వాతావరణ మార్పులు వంటి సమస్యలు రోజు రోజుకుపెరుగుతున్నాయి ఈ పరిస్థితుల్లో స్థిరమైన అభివృద్ధి సాధించాలంటే జనాభానియంత్రణఅత్యవసరం.అమెరికా,కెనడా,బ్రెజిల్ ,రష్యా వైశాల్యం లో పెద్దవిజనాభాతక్కువ ఉండడం కూడా అవిఅభి వృద్ధిసానుకూలంగామారింది.కొన్ని దేశాలు జనా భాను ప్రోత్సహించడానికి




మదర్ గ్లోరి, మదర్ హీరో యిన్అనేబిరుదులుఇస్తాయి.ఏది అతి మంచిది కా దు ప్రపంచ జనాభా దినోత్స వం సందర్భంగా కు టుంబ నియంత్రణ మహిళల విద్య ఆరోగ్య సంరక్ష ణమరియుసమానఅవకాశాలపై దృష్టి పెట్టాలి చిన్న కుటుంబం సుఖీభవ అనే భావాలను ప్రజల్లో బలం గా నాటాలి ముఖ్యంగా యువతల అవగాహన పెంచడం ద్వారాసమాజం లో దీన్ని విస్తృతంగాప్రచా రం చెయ్యాలి.భారత్ లాంటి వర్తమాన దేశాలు ఆసియా ఆఫ్రికా దేశాలు జనాభా వల్ల చాలా సమ స్యలుఎదుర్కొంటున్నాయి. భూమి పైన కూడా ఒత్తిడి పెరిగి ప్రతికూల పరిస్థితులుకలుగుతున్నాయి వనరులకు వాటి వినియోగానికి సమతు ల్యత లోపించి ఎగుమ తులు నశించి దిగుమ తులు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడడం వల్ల విదేశీ మారకం కూడా క్షీణిస్తుంది కొన్ని దేశాల అధిక జనాభా ప్రోత్సహి స్తుండగా కొన్ని దేశాలు జనాభా నియంత్రణ కో సం తీవ్రమైన ప్రయత్నా లు చేస్తున్నాయి భారత్ లాంటి దేశంలో జనాభా నియంత్రణలో మతం కూ డా ఒక అడ్డంకిగా మారింది. చిన్న కుటుంబం మం చి భవిష్యత్తు అన్నిసందేశంతోప్రపంచజనాభాదినో త్సవం అందించే స్ఫూర్తి ని సార్థకం చేసుకుం దాం జనా భా తక్కువ వలన ఆరోగ్యక రమైన సమా జా న్ని ఆర్థికంగాబలంఉన్నసమాజాన్నినిర్మించడానికిదోహద పడుతుంది2030 నాటికిభారతదేశ జనాభ ఒక్క 100 50 కోట్ల దాటే సూ చిక ఉంది. జనాభా అంకగణి త రూపంలో పె రిగి తే వనరు లు గ్రాఫికల్ రూపం లో పెరుగుతున్నాయి.అందుకే జనాభాఎంతఉందనికాకుండాసమర్థవంతమైన ఆరోగ్య కర మైన,ఆహార కొరతలేని జనా భా అవసరం. మొ త్తంగా ప్రపంచ జనాభా ది నోత్సవం మనకుఒకగుర్తిం పు భవిష్యత్ తరాల కోసం సమతుల్యమైన ఆరోగ్యకరమైనప్రపంచాన్నినిర్మించాలంటే ఇప్పుడేచర్య లు తీసుకోవాలి. ప్రతి వ్య క్తి తన బాధ్యతను గుర్తించి జనాభా నియంత్రణ లో భాగస్వామ్యం కావాలి.

## 13న టిడబ్ల్యూజేఎఫ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

– నిరసన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలి రావాలి
– టిడబ్ల్యూజేఎఫ్ నాయకులు

కామారెడ్డి, జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఈనెల 13న కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట నిరసన కార్యక్రమాన్ని టిడబ్ల్యూజేఎఫ్ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా నాయకులు పేర్కొన్నారు . శుక్రవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. జర్నలిస్టులకు అందజేసిన హెల్త్ కార్డులు నిమ్స్ ఆస్పత్రి మినహా ఇతర కార్పొరేట్ ఆస్పత్రుల్లో పనిచేయడం లేదని, వెంటనే అందరికీ



కొత్త హెల్త్ కార్డులు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇండ్ల స్థలాల అంశంపై ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని, క్యాబినెట్ సబ్ కమిటీ తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులను వెంటనే పంపిణీ చేయాలని, కార్డుల జాప్యం వల్ల బస్ పాస్‌లు తదితర సౌకర్యాలు పొందడంలో తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు. జర్నలిస్టులకు నెలకు రూ.10 వేల పెన్షన్ అందించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో జర్నలిస్టుల పిల్లలకు 100 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ప్రభుత్వం వెంటనే జీవో జారీ చేయాలని తదితర అంశాలపై ఈ నిరసన కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యుఎఫ్ నాయకులు డాకూరి మోహన్, తెడ్డు సాయిలు, జూపల్లి తిరుపతి రెడ్డి, పగల సాయిబాబా, పట్నం నర్సిములు, మెత్తల అనిల్, కిసారి రాజు తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాది పరిషత్ ఆధ్వర్యంలో గురుపూజోత్సవం

కామారెడ్డి ,జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

న్యాయవాద పరిషత్ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రతి ఏటా జూలై 10వ తేదీన న్యాయవాద పరిషత్ నిర్వహించే గురుపూజోత్సవం కార్యక్రమంలో భాగంగా సీనియర్ న్యాయవాదులు శంకర్ రెడ్డి జగన్నాథం రమేష్ చంద్ వెంకట్రామిరెడ్డి రత్నాకర్ రావు లను న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో బార్ అసోసియేషన్ హాల్ లో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు సన్మాన గ్రహీతలు వారి సందేశంలో న్యాయవాద వృత్తి పైన కీలక సూచనలను న్యాయవాదులకు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు బి నారాయణ జనరల్ సెక్రెటరీ బి సురేందర్ రెడ్డి. కామారెడ్డి జిల్లా కోర్టు జిపి శ్యాం గోపాల్ రావు. న్యాయవాద పరిషత్ అధ్యక్షులు బి దామోదర్ రెడ్డి జనరల్ సెక్రెటరీ సంతోష్ శర్మ ఉపాధ్యక్షులు సందీప్




రెడ్డి న్యాయవాద పరిషత్ సభ్యులు బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ లలితకు సన్మానం

కామారెడ్డి ,జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతి నిధి)

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో గత 14 సంవత్సరాలుగా విధులు నిర్వహించి. మరో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి. హెల్త్ డిపార్ట్మెంట్ లలిత బదిలీపై వెళ్తున్నందుకు . హెల్త్ డిపార్ట్మెంట్ లలిత కి భూంపల్లి గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ సన్మానం చేయడం జరిగింది గ్రామంలో 14 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ లలిత సేవలు అభినందన నియమని గ్రామ సర్పంచ్ గైని శ్రీనివాస్ అన్నారు. గ్రామంలో చిన్న పెద్ద తేడా లేకుండా గ్రామంలో. ఉంటూ ప్రతి ఒక్కరికి ఆరోగ్య సమస్యలు చెబుతూ గ్రామంలో ఒక అక్క చెల్లిగా ఉంటూ ప్రజలకు ఉత్తమ సేవలందించి బదిలీపై వెళ్తున్న సందర్భంగా ఆమెకు ఏఎన్ఎం సంగీత మరియు ఆశా వర్కర్లు సన్మానం చేయడం జరిగింది. గ్రామంలో చిన్నపిల్ల నుండి పెద్ద వాళ్ల వరకు హెల్త్ డిపార్ట్మెంట్ లలిత అంటే తెలియని వారే లేరు ఆమె చేసిన సేవలు భూంపల్లి గ్రామంలో



గుర్తుండి పోతాయని గ్రామస్తులు అన్నారు. వర్షాకాలం వచ్చిందంటే చాలు ఆమె గ్రామంలో తిరుగుతూ. నీరు నిల్వ ఉండకూడదని. ఆరోగ్య సమస్యలు ఉంటే భూంపల్లి లో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్దకు ప్రతి బుధవారం రావాలని. ప్రతి ఒక్కరూ ఇంటిదగ్గర పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని. పిచ్చి మొక్కలు నీరు వంటివి నిల్వ ఉంచుకోకుండా ఎప్పటిదాప్పుడు శుభ్రపరుచుకోవాలని. డ్రైనేజీలు శుభ్రముంచాలని డ్రైనేజీల చుట్టూ పిచ్చి మొక్కలు తొలగించాలని. మనం నీరు తాగే బిందెలపై మూతలు ఉంచుకోవాలని. ఆరుబయట మలవిసర్జన చేయకూడదని. చేతులు ప్రతిరోజు శుభ్రంగా కడుక్కోవాలని. మనం వండుకున్న ఆహారంపై ఈగలు వాలకుండా చూసుకోవాలని. ఆమె చేసిన ఈ సూచనలు ప్రతి ఒక్కరు గ్రామంలో పాటిస్తున్నారు. గ్రామంలో ఒక చాకలి ఐలమ్మ రాణి రుద్రమదేవి లాంటి. స్ఫూర్తితో గ్రామంలో ఇంటింటికి వెళ్లి ఇలాంటి సూచనలు చేయడం పట్ల హెల్త్ డిపార్ట్మెంట్ లలిత ను గ్రామస్తులు ఎప్పటికీ మర్చిపోమని అన్నారు. ఆమె చెప్పిన మాటలు ఆమె బదిలీపై వెళ్లినా కానీ మా మనసులో నుండి పోదని గ్రామస్తులు అన్నారు. మా గ్రామానికి ఒక్క ఆడబిడ్డగా మరి ఒక అక్క చెల్లె వదినగా మా గ్రామంలో స్ఫూర్తి నింపి వేరే ఆరోగ్య కేంద్రానికి వెళ్తున్న హెల్త్ డిపార్ట్మెంట్ లలితను బదిలీ చేయడం బాధాకరమని గ్రామస్తులు అన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సునంద. ఏఎన్ఎం సంగీత ఆశ వర్కర్లు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల జిల్లా 4వ వార్షిక పోలీసు క్రీడలు ప్రారంభించిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) జూలై 10

క్రీడలతో స్నేహ భావం పొందడంతో పాటు పని ఒత్తిడి నుండి రిలీఫ్ అవడానికి క్రీడలు ఎంతో దోహదపడుతాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. అనునిత్యం విధులలో, నిరంతరం పనిలో నిమగ్నమైన జిల్లా పోలీసులకు ఆటవిడుపుగా జిల్లా పోలీసు వార్షిక క్రీడలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈరోజు ఉదయం స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు జిల్లా ఎస్పీ పాల్గొని పోలీసు క్రీడలను ప్రారంభించారు.మొదటగా క్రీడలను ప్రారంభిస్తున్నట్లు జిల్లా ఎస్పి తెలిపారు. తదుపరి పరేడ్ మైదానం పరేడ్ ను నిర్వహించి ముఖ్య అతిథులకు గౌరవ వందనాన్ని అందజేయడం జరిగింది. తదుపరి స్పోర్ట్స్ జెండాను అధికారుల సమక్షంలో ఎస్పి ఆవిష్కరించడం జరిగింది. స్పోర్ట్స్ ప్రారంభమైనట్లు తెలియజేస్తున్న బెలూన్లను గాలిలోకి వదిలి జిల్లా పోలీసు వార్షిక క్రీడలను ప్రారంభించి క్రీడా జ్యోతిని వెలిగించారు. అనంతరం



క్రీడాకారులచే ఎలాంటి రాగద్వేషాలు లేకుండా నిష్పక్షపాతంగా క్రీడలను ఆడతామని ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ క్రీడా పోటీలలో పాల్గొననున్న క్రీడాకారులందరికీ అభినందనలు తెలియజేస్తూ, క్రీడలు ఆడే స్ఫూర్తి గొప్పదని ప్రతి ఒక్కరూ క్రీడలను ఆడుతూ మానసిక శారీరక దృఢత్వాన్ని కాపాడుకోవాలని తెలియజేశారు. ఇలాంటి క్రీడా పోటీల లోనే ప్రతి ఒక్కరి ప్రతిభ కనబడుతుందని తెలియజేశారు. క్రీడలలో గెలుపోటములు సహజమని ప్రతి ఒక్కరు క్రీడా స్ఫూర్తితో పోటీలలో పాల్గొనవలసిందిగా తెలియజేశారు. ప్రతిరోజు విధులు నిర్వహించే అధికారులకు, సిబ్బందికి ఆటవిడుపుగా ఇలాంటి క్రీడా పోటీలు నిర్వహిస్తారని వాటిలో ప్రతి ఒక్కరూ పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందవలసిందిగా తెలిపారు.క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల ఉద్యోగుల మధ్య సఖ్యత పెరిగి, విధులలో కలిసిమెలిసి పనిచేస్తూ ఉండడం జరుగుతుందని తెలిపారు. తదుపరి రన్నింగ్, వాలీబాల్ క్రికెట్ క్రీడలను జిల్లా ఎస్పీ ఆడి క్రీడాకారులను ప్రోత్సహించి ఉత్సాహపరిచారు. క్రీడలు రెండు రోజులపాటు నిర్వహించనున్నట్లు అందులో వాలీబాల్, క్రికెట్, కబడ్డీ, బ్యాట్మెంటన్, అథ్లెటిక్స్, క్యారం, చెస్ లాంటి వివిధ అంశాలలో ఈ క్రీడలను నిర్వహించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్ ఐపీఎస్, డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రాములు, ఇన్స్పెక్టర్లు ఆరిఫ్ అలీ ఖాన్,సుధాకర్, కరుణాకర్, రాజకుమార్, లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్, సైదులు,వేణు,ఎస్.ఐ లు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# యు ఎస్ ఎఫ్ ఐ ఆధ్వర్యంలో ప్రజా భవన్ ముట్టడి

-రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విద్యారంగ సమస్యను పరిష్కరించాలి.
-రాష్ట్రవ్యాప్తంగా అక్రమ అరెస్టులను చేస్తున్న రేవంత్ ప్రభుత్వం.
-ఈరోజు ప్రజాభవన్ ను ముట్టడించిన యూఎస్ఎఫ్ఐ.
-అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.
-(USFI)యు.ఎస్.ఎఫ్.ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ.

తెలంగాణ పత్రిక న్యూస్ ప్రతినిధి శేర్లింగంపల్లి నియోజకవర్గం జులై 10.

భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని విద్యారంగం పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య నిరసిస్తూ ఈరోజు ప్రజాభవన్ ముట్టడించడం జరిగింది. అనంతరం ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ రవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు పరిష్కరించమని ఎన్నిసార్లు విన్నవించిన పెడచెవిన పడుతుందని మండిపడ్డారు విద్యా సంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇప్పటికీ విద్యార్థులకు పూర్తిస్థాయిలో యూనిఫాం మరియు ఇతర సదుపాయాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు, అదే విధంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం





వలన ఇప్పటివరకు యజమానియాలు సర్టిఫికెట్లు ఇవ్వకుండా తీరా ఇబ్బందుల గురిచేస్తున్నాయని తక్షణమే పూర్తిస్థాయిలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించే విధంగా కృషి చేయాలన్నారు, మరియు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాల మూసివేసే నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు, అదేవిధంగా రాష్ట్రంలో ప్రైవేటు విద్యాసంస్థల ఫీజుల దోపిడిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిల విఫలమైందని అన్నారు, రాష్ట్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని డిమాండ్ చేశారు మరియు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యాధికారులపై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేశారు అధికారుల నిర్లక్ష్యంతో రాష్ట్ర వ్యాప్త యజమాన్యాలు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారని మరియు ఎలాంటి అనుమతులు లేకుండా చాలా విద్యాసంస్థలు నడుపుతున్న అధికారులు చూసి చూడనట్టుగా వ్యవరించడం విడ్డూరంగా ఉందన్నారు, అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల గుర్తింపులను తక్షణమే రద్దుచేసి యజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు, ప్రజాభవన్ కు ముట్టడిస్తున్న యూఎస్ఎఫ్ఐ నాయకులను అరెస్టు చేయడాన్ని తాము ఖండిస్తున్నామని అదేవిధంగా అర్ధరాత్రి పోలీసు వారు రాష్ట్ర వ్యాప్త కార్యకర్తల అరెస్టులను ఖండిస్తున్నామన్నారు, ఈరోజు ప్రజాభవన్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్నవారు రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ రేణుక, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజేష్, శాంతి కుమార్, వెంకటేష్, సందీప్, తిరుపతి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నాగరాజు, సంద గణేష్, గుడి కందుల రవి, రాష్ట్ర నాయకులు శేఖర్, సయ్యద్, నవీన్, మనోజ్, రుక్మిణి, తులసి, శ్రీలత, ప్రవీణ్, జోహార్సింగ్, రాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

# నంగునూరులో మెగా ప్లాంటేషన్

-ఆయిల్ పామ్ సాగుతో రైతుకు స్థిర ఆదాయం

నంగునూరు, జూలై 10(తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం మగ్ధుంపూర్ గ్రామంలో నిర్వహించిన మెగా ప్లాంటేషన్ కార్యక్రమం రైతులను విశేషంగా ఆకట్టుకుంది. రైతు శేరి సురేందర్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో శుక్రవారం ఆయిల్ పామ్ మొక్కలు నాటి, ఈ సాగుపై రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి గీత, నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ ఎండీ ఇమ్రాన్, మగ్ధుంపూర్ సర్పంచి పాకాల శ్రీనివాస్, వాసరి యాదమల్లు పాల్గొని మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ పామ్ భవిష్యత్‌లో రైతుకు



స్థిరమైన ఆదాయం అందించే వాణిజ్య పంటగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సబ్సిడీలు, ప్రోత్సాహకాలు, సాంకేతిక సహాయాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ సాగును చేపడితే దీర్ఘకాలంలో మంచి ఆర్థిక లాభాలు పొందవచ్చని వివరించారు. వ్యవసాయ అధికారులు రైతులకు పంట నిర్వహణ, నీటి వినియోగం, ఎరువుల సమతుల్య వినియోగం, మొక్కల సంరక్షణ, ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించారు. శాస్త్రీయ విధానాలను అనుసరిస్తే అధిక దిగుబడులతో పాటు నాణ్యమైన ఉత్పత్తి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలో పెద్ద ఎత్తున మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణతో పాటు రైతు ఆదాయ వృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, బాపురాజు, చైతన్య, ప్రవళిక, మౌనిక, ఆయిల్ ఫెడ్ ఫీల్డ్ ఆఫీసర్ నితీశ్, బండారు ప్రసాద్ రెడ్డి, అచ్చిన మల్లయ్య, అల్లిబిల్లి నర్సింగరావు, ఎండి ఎస్దాని, పాలారపు తిరుపతిరెడ్డి, ఉపాధి హామీ క్షేత్ర సహాయకుడు పలారపు పరమేశ్వర్ రెడ్డి, కొలుపుల ఆంజనేయులు, శంకరయ్య, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, రైతు సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదిపై అక్రమ కేసు.. బార్ అసోసియేషన్ నిరసన



తెలంగాణ పత్రిక దమ్మపేట జూలై 10

దమ్మపేట బార్ అసోసియేషన్ సభ్యుడు, న్యాయవాది గోళ్ళ భవాని కృష్ణ యాదవ్ పై ఒక సివిల్ వివాదంలో దమ్మపేట పోలీసులు అక్రమంగా కేసు నమోదు చేశారు. పోలీసుల ఏకపక్ష వైఖరిని నిరసిస్తూ దమ్మపేట బార్ అసోసియేషన్ రెండు రోజులుగా విధులను బహిష్కరించి నిరసన తెలుపుతోంది. ఈ నిరసనకు మద్దతుగా ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కొల్లి సత్యనారాయణ, జాతీయ కౌన్సిల్ సభ్యులు జలసూత్రం శివరామ్ ప్రసాద్, ఏడునూతల శ్రీనివాస రావు, సీనియర్ నాయకుడు జక్కంపూడి నాగేశ్వర రావు దమ్మపేట బార్ అసోసియేషన్ ను సందర్శించి సంఘీభావం తెలిపారు. వివాదాస్పద భూమి పరిశీలన.. రైతుల ఆవేదన న్యాయవాది భవాని కృష్ణ యాదవ్ నుండి వివరాలు సేకరించిన అనంతరం, ఐ ఎల్ యు ప్రతినిధుల బృందం వివాదానికి కారణమైన దమ్మపేట రెవిన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 273 లో గల భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించింది. ఈ సందర్భంగా గత 60 ఏళ్లకు పైగా ఆ భూమిని సాగు చేసుకుంటున్న స్థానిక రైతులు తమ బాధలను ఐలు బృందానికి వివరించారు. పదవీ విరమణ పొందిన ఒక ఐఏఎస్ అధికారి కుటుంబ సభ్యులు, వారి అనుచరులు తమను తీవ్రంగా వేధిస్తున్నారని రైతులు వాపోయారు. తాము కష్టపడి వేసుకున్న కొబ్బరి మొక్కలను సైతం సదరు అధికారి మనుషులు నరికివేశారని కన్నీరు పెట్టుకున్నారు. బాధిత రైతు ఆవేదన: బాధితులలో ఒకరైన గట్ల రామయ్య మాట్లాడుతూ.. గతంలో పోలీస్ స్టేషన్ వసతి గృహాల (క్వార్టర్ల) నిర్మాణానికి ప్రభుత్వం తన పట్టా భూమిని తీసుకుందని, దానికి బదులుగా ప్రభుత్వమే తనకు ఇక్కడ రెండున్నర ఎకరాల భూమిని కేటాయించిందని తెలిపారు. అయితే, ప్రస్తుత తహసీల్దార్ ఆ భూమిని సదరు రిటైర్డ్ అధికారి భూమిగా నివేదిక ఇవ్వడం ఎంతవరకు న్యాయమని ఆయన ప్రశ్నించారు. ఐలు బృందం హామీ.. మద్దతుగా నిలిచిన నాయకులు రైతుల నుండి వివరాలు సేకరించి, క్షేత్రస్థాయిలో నిజనిర్ధారణ చేసిన ఐలు నాయకులు బాధితులకు ధైర్యం చెప్పారు. రైతులకు న్యాయపరంగా తీసుకోవాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేయడమే కాకుండా, వారికి ఉచిత న్యాయ సహాయం అందిస్తామని, భూములు దక్కే వరకు అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దమ్మపేట సీనియర్ న్యాయవాది, ఐలు నాయకుడు ఉడతనేని శ్రీనివాస రావు, దమ్మపేట బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షుడు సతీష్ కుమార్, దర్గావాలి, అరుణ మరియు బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు. వీరితో పాటు సిపిఎం నాయకులు దొడ్డా లక్ష్మీనారాయణ, మోరంపూడి శ్రీనివాస్ రావు, కొలిక పోగు శ్రీనివాసరావు కూడా పాల్గొని రైతులకు మద్దతు ప్రకటించారు.

# మీ ప్రమాణం యాప్‌తో పారదర్శక పాలనకు శ్రీకారం

-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ జిల్లా ప్రతినిధి జులై 10 (తెలంగాణ పత్రిక)

ప్రభుత్వ శాఖల్లో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందించి ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు 'మీ ప్రమాణం' యాప్ తో పాటు ప్రభుత్వ ఉద్యోగుల హాజరు, పనితీరును పర్యవేక్షించే సమగ్ర డ్యాష్‌బోర్డ్ వ్యవస్థను అమల్లోకి తీసుకువస్తున్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ ఎస్ డి కమిషనర్ రవికిరణ్ తో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ, మీ-సేవ, వైద్య, విద్య తదితర శాఖల 70--80 శాతం సేవలను ఈ యాప్‌తో అనుసంధానం చేసి ఒకే వేదికపై ప్రజలకు అందుబాటులోకి తీసుకురానున్నట్లు చెప్పారు. ప్రస్తుతం వివిధ శాఖలు వేర్వేరు యాప్‌ల ద్వారా ఉద్యోగుల హాజరును నమోదు చేస్తున్నందున, అన్ని శాఖల హాజరు వివరాలను ఒకే డ్యాష్‌బోర్డ్‌లో సమీకరించి ఉద్యోగుల హాజరు, విధుల నిర్వహణ, పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆగస్టు 15 నాటికి ఈ వ్యవస్థను పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకువచ్చి, ప్రభుత్వ ఉద్యోగుల హాజరు, పనితీరు పర్యవేక్షణలో నిర్మల్ జిల్లాను రాష్ట్రానికి ఆదర్శంగా తీర్చిదిద్దుతామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, ఈడీఎం నదీమ్, తహసీల్దార్లు, అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫామ్ సాగు పెంచే గ్రామ పంచాయతీలకు ప్రోత్సాహకాలు

- హుస్నాబాద్‌ను వ్యవసాయం, నైపుణ్యాభివృద్ధి, విద్య, ఉపాధి కేంద్రంగా తీర్చిదిద్దుతున్నాం
- ఎటిసీలతో యువతకు ఉజ్వల భవిష్యత్..... రూ.45.15 కోట్లతో హుస్నాబాద్ లో ఎటిసీకి భూమిపూజ
- టామ్ కాం ద్వారా విదేశాల్లో లక్షల జీతాలతో ఉద్యోగాలు నైపుణ్యాలు సాధించి యువత ఉద్యోగాలు సాధించాలి
- హుస్నాబాద్‌ను తెలంగాణలో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం
- రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకట్ స్వామి

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గంలో గురువారం పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర కార్మిక, ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి పాల్గొన్నారు. జనగామ గ్రామంలో మెగా ఆయిల్ పామ్ ప్లాంటేషన్ కార్యక్రమం, తోటపల్లి గ్రామంలో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ (ఎటిసీ) నిర్మాణానికి భూమిపూజ, టామ్‌కాం ఆధ్వర్యంలో మెగా విదేశీ ఉద్యోగ మేళా, ఉమ్మాపూర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల భవనాల నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంత రైతుల ఆదాయం పెంచేందుకు ఆయిల్ పామ్ సాగును విస్తృతంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. జిల్లాలో 50 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటికే 14 వేల ఎకరాలకుపైగా సాగు జరుగుతుందన్నారు. 5 ఎకరాలకుపైగా భూమి ఉన్న రైతులతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలు ఉన్నందున రైతులు ఆయిల్ పామ్ వంటి దీర్ఘకాలిక, లాభదాయక పంటల వైపు మొగ్గు చూపాలని సూచించారు. ఆయిల్ పామ్ సాగుకు ప్రభుత్వం ఎకరాకు రూ.50 వేల వరకు సబ్సిడీ అందిస్తోందని, నాలుగు సంవత్సరాల వరకు అంతర పంటలు సాగు చేసుకునే అవకాశం కూడా ఉందన్నారు. నర్మేటలో ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీ అందుబాటులో ఉండటంతో రైతులకు మార్కెటింగ్ సమస్య ఉండదని వివరించారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించే గ్రామాలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని మంత్రి ప్రకటించారు. చిన్న గ్రామాల్లో 100 ఎకరాలకుపైగా, పెద్ద గ్రామాల్లో 200 ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు జరిగితే వరుసగా రూ.5 లక్షలు, రూ.10 లక్షల అభివృద్ధి ప్రోత్సాహక నిధులు అందజేస్తామని తెలిపారు. హుస్నాబాద్‌లో రూ.45.15 కోట్ల వ్యయంతో అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ నిర్మాణం ప్రారంభించడం చారిత్రాత్మక ఘట్టమని మంత్రి పేర్కొన్నారు. టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో ఏర్పాటు చేస్తున్న ఈ కేంద్రం ద్వారా యువతకు రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, ఎలక్ట్రిక్ వెహికల్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ( ఐటీ ), ప్రొడక్ట్ డిజైన్ వంటి అత్యాధునిక సాంకేతిక రంగాల్లో శిక్షణ అందుతుందని తెలిపారు. ఒక్కో శిక్షణార్థికి నెలకు రూ.2 వేల స్టైపెండ్ కూడా ప్రభుత్వం అందిస్తోందన్నారు. హుస్నాబాద్‌ను వెనుకబడిన ప్రాంతంగా కాకుండా విద్య, వైద్యం, పర్యాటకం, పరిశ్రమలు, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. 250 పడకల ఆసుపత్రి, పీజీ మెడికల్ కాలేజీ, నాలుగు లైన్ల రహదారి, అర్బన్ ఫారెస్ట్ పార్క్, ఎల్లమ్మ చెరువు పర్యాటక అభివృద్ధి, ఇండస్ట్రియల్ పార్క్ వంటి అనేక ప్రాజెక్టులు వేగంగా ముందుకు సాగుతున్నాయని తెలిపారు.టామ్‌కాం ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా విదేశీ ఉద్యోగ మేళాకు సుమారు 1,500 మంది నిరుద్యోగ యువత నమోదు చేసుకోవడం సంతోషకరమని మంత్రి అన్నారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేస్తూ, స్థానిక యువత ప్రపంచ స్థాయి ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. జర్మనీ సహా పలు దేశాల్లో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, హుస్నాబాద్‌లో జర్మన్ భాషా శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. జర్మన్ భాష నేర్చుకునే యువతకు వ్యక్తిగతంగా నెలకు రూ.1,000 స్టైపెండ్ అందించేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. వ్యవసాయ పనిముట్ల తయారీ, ఎంఎస్‌ఎంఈ రంగాల్లో కూడా ప్రత్యేక నైపుణ్య శిక్షణ అందించి యువతను స్వయం ఉపాధి వైపు ప్రోత్సహిస్తామని మంత్రి తెలిపారు. హుస్నాబాద్‌లో డ్రైవింగ్ స్కూల్ ఏర్పాటు చేయాలని కూడా ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఉమ్మాపూర్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల శాశ్వత భవనాల నిర్మాణానికి భూమిపూజ చేయడం ఆనందదాయకమని మంత్రి అన్నారు. ఏడాది వ్యవధిలో నిర్మాణ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల హాస్టల్ నిర్మాణానికి రూ.15 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరయ్యాయని, త్వరలోనే శంకుస్థాపన నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత హుస్నాబాద్ ప్రాంతానికి ఇంజనీరింగ్ కళాశాల, లా కళాశాల, ఫార్మసీ కళాశాల వంటి విద్యాసంస్థలు మంజూరు చేశామని, విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, సైకిళ్లు వంటి సౌకర్యాలు కల్పిస్తూ నాణ్యమైన ఉన్నత విద్య అందిస్తున్నామని పేర్కొన్నారు.గౌరవెల్లి ప్రాజెక్టు కాలువల నిర్మాణానికి ప్రభుత్వం రూ.220 కోట్లు కేటాయించిందని, రైతుల ప్రయోజనాలే ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, రైతులు, యువత, విద్యార్థుల భవిష్యత్తును బలోపేతం చేసే దిశగా అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగవంతం చేస్తామని మంత్రి తెలిపారు.


**మంత్రి వివేక్ వెంకట్ స్వామి మాట్లాడుతూ....**

రాష్ట్రంలో నైపుణ్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని పేర్కొంటూ, టాటా టెక్నాలజీస్ భాగస్వామ్యంతో రూ.4 వేల కోట్లకు పైగా వ్యయంతో 119 అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వివేక్ వెంకట్ స్వామి తెలిపారు. ఈ కేంద్రాల్లో రోబోటిక్స్, 3డీ ప్రింటింగ్, ఈవీ మెయింటెనెన్స్, ఇండస్ట్రియల్ ఆటోమేషన్, డిజిటల్ మ్యాన్యుఫ్యాక్చరింగ్ వంటి ఆధునిక కోర్సుల్లో శిక్షణ అందించనున్నట్లు వెల్లడించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎటిసీలలో శిక్షణ పొందే ప్రతి విద్యార్థికి నెలకు రూ.2 వేల స్టైపెండ్ అందిస్తున్నామని తెలిపారు. అలాగే జర్మన్ భాష నేర్చుకునే యువతకు ప్రత్యేక ప్రోత్సాహకాలు కల్పిస్తూ విదేశీ ఉపాధికి సిద్ధం చేస్తున్నామని చెప్పారు. టామ్‌కాం ద్వారా రాష్ట్ర యువతకు దేశ, విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని, ఇందుకోసం ప్రభుత్వం రూ.90 కోట్ల బడ్జెట్ కేటాయించిందని తెలిపారు. విదేశాల్లో లక్షల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు అందుబాటులో ఉన్నాయని, యువత నైపుణ్యాలు, భాషా పరిజ్ఞానం పెంపొందించుకుని ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లక్షకు పైగా ఉద్యోగాలను భర్తీ చేశామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితి పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు వంటి సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తోందన్నారు. హుస్నాబాద్‌లో శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కావడం ఈ ప్రాంత విద్యార్థులకు గొప్ప అవకాశమని పేర్కొన్నారు. కళాశాల హాస్టల్ నిర్మాణం, ఆధునిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. హుస్నాబాద్‌లో ఏర్పాటు చేస్తున్న అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్ రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని, ఇక్కడి నుంచి శిక్షణ పొందిన యువత ప్రపంచవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మున్నూరు కాపు కార్పొరేషన్ చైర్మన్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి, ఉపాధి శిక్షణ శాఖ డైరెక్టర్ క్రాంతి వెస్లీ, సిపి రష్మీ పెరుమాళ్, ఆడిషన్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, మున్సిపల్ చైర్మన్ దండి లక్ష్మీ వైస్ చైర్మన్ చిత్తారి పద్మ, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి వైస్ చైర్మన్ బంక చందు, కౌన్సిలర్ లు, సర్పంచ్ లు ముఖ్య నేతలు, అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి వెంకటి

కామారెడ్డి, జూలై 10,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



ప్రపంచ జనాభా దినోత్సవం-2026 సందర్భంగా జూలై 11 నుండి 18 వరకు ప్రత్యేక కుటుంబ నియంత్రణ వారోత్సవం ఆరోగ్యవంతమైన తల్లి -- ఆరోగ్యవంతమైన శిశువు -- సంతోషకరమైన కుటుంబమే లక్ష్యం ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కుటుంబ నియంత్రణ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి. జిల్లా వైద్య �c ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి ప్రపంచ జనాభా దినోత్సవం పురస్కరించుకొని జూలై 11 నుండి 18, 2026 వరకు కామారెడ్డి జిల్లాలో ప్రత్యేక కుటుంబ నియంత్రణ వారోత్సవం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య c ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి తెలిపారు. కేంద్ర ఆరోగ్య c కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ మరియు తెలంగాణ రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలలో ఈ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రజల్లో కుటుంబ నియంత్రణ సేవలపై అవగాహన పెంపొందించడం, పిల్లల మధ్య సరైన విరామం పాటించడం, తల్లి-శిశు మరణాలను తగ్గించడం, అధిక ప్రమాద గర్భధారణలను నివారించడం, ఆరోగ్యవంతమైన కుటుంబాలను నిర్మించడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. “పిల్లలకు సరైన అంతరం ఉంటే, కుటుంబాలు ఆరోగ్యంగా మరియు సంతోషంగా ఉంటాయి. ఈ సందేశాన్ని గ్రామాలు, పట్టణాలు, విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ఆరోగ్య కేంద్రాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. జూలై 11 నుండి 18 వరకు చేపట్టే ముఖ్య కార్యక్రమాలు జిల్లాలోని జిల్లా ఆసుపత్రి, ఏరియా ఆసుపత్రులు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆరోగ్య ఉపకేంద్రాలు, ఆరోగ్య c వెల్‌నెస్ కేంద్రాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించబడతాయి. అందులో భాగంగకుటుంబ నియంత్రణపై ప్రత్యేక అవగాహన ర్యాలీలు. గ్రామ సభలు, మహిళా సంఘ సమావేశాలు. యువ దంపతులకు ప్రత్యేక కౌన్సెలింగ్. గర్భిణీలు , బాలింతలకు కుటుంబ నియంత్రణ సేవలపై అవగాహన. అర్హులైన దంపతుల గుర్తింపు,ఇంటింటి ప్రచారం. ఆరోగ్య విద్య కార్యక్రమాలు. పోస్టర్లు, కరపత్రాల పంపిణీ. ఆరోగ్య కేంద్రాలలో ప్రత్యేక కుటుంబ నియంత్రణ శిబిరాలు. గ్రామ స్థాయిలో ఆశా వర్కర్లు ఏఎన్ఎంల ద్వారా ప్రచార కార్యక్రమాలు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న కుటుంబ నియంత్రణ సేవలు ప్రజలకు పూర్తిగా ఉచితంగా క్రింది సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు కండోమ్‌లు మౌఖిక గర్భనిరోధక మాత్రలు అత్యవసర గర్భనిరోధక మాత్రలు ఛాయా మాత్రలు అంతర గర్భనిరోధక ఇంజెక్షన్ (ప్రసవానంతర కాపర్-టి) శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు మహిళలకు ట్యూబెక్టమీ పురుషులకు నో-స్కల్పెల్ వాసెక్టమీ ఈ సేవలన్నీ ప్రభుత్వ ఆరోగ్య సంస్థలలో నిపుణులైన వైద్యులచే సురక్షితంగా, పూర్తిగా ఉచితంగా అందించబడతాయని తెలిపారు. పిల్లల మధ్య సరైన అంతరం ఎందుకు అవసరం? డా. జె. వెంకటి మాట్లాడుతూ--- తల్లి ఆరోగ్యం మెరుగుపడుతుంది. శిశువుల మరణాల శాతం తగ్గుతుంది. తక్కువ బరువుతో పుట్టే శిశువుల సంఖ్య తగ్గుతుంది. పోషకాహార లోపాలు తగ్గుతాయి. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది. పిల్లల విద్య, ఆరోగ్యంపై తల్లిదండ్రులు ఎక్కువ శ్రద్ధ పెట్టగలుగుతారు. కుటుంబ జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. సమాజ ఆరోగ్యం బలోపేతం అవుతుంది. ఆశా, ఏ అన్నం ప్రత్యేక బాధ్యతలు ఈ వారోత్సవంలో ఆశా కార్యకర్తలు, వైద్యాధికారులు, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు కలిసి నమోదు. ఇంటింటి సందర్శనలు. కుటుంబ నియంత్రణపై కౌన్సెలింగ్. గర్భిణీలకు ప్రసవానంతర కుటుంబ నియంత్రణపై సూచనలు. సేవలు పొందవలసిన వారిని ఆరోగ్య కేంద్రాలకు తరలించడం. శస్త్రచికిత్స శిబిరాలకు లబ్ధిదారులను ప్రోత్సహించడం. సేవల అనంతరం ఫాలోఅప్ నిర్వహించడం వంటి కార్యక్రమాలు చేపడతారు. ప్రజలకు విజ్ఞప్తి ప్రతి అర్హులైన దంపతులు తమకు అనుకూలమైన కుటుంబ నియంత్రణ పద్ధతిని ఎంపిక చేసుకుని సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని డా. జె. వెంకటి కోరారు. ప్రభుత్వం అందిస్తున్న కుటుంబ నియంత్రణ సేవలు నాణ్యమైనవి, సురక్షితమైనవి, పూర్తిగా ఉచితమైనవి అని తెలిపారు. కుటుంబ నియంత్రణను స్వచ్ఛందంగా స్వీకరించడం ద్వారా ఆరోగ్యవంతమైన తల్లి, ఆరోగ్యవంతమైన శిశువు, సంతోషకరమైన కుటుంబం, అభివృద్ధి చెందిన సమాజం నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. చివరిగా, జిల్లాలోని ప్రజలందరూ జూలై 11 నుండి 18 వరకు నిర్వహించే ప్రపంచ జనాభా దినోత్సవ ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొని, ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కుటుంబ నియంత్రణ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య c ఆరోగ్య అధికారి డా. జె. వెంకటి కోరారు.

# మత్తు రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

-ధర్మపురిలో నషా ముక్త్ భారత్ కార్యక్రమశీలో పాల్గొన్న జిల్లా కలెక్టర్,ఎస్పీ.

ధర్మపురి మండలం (తెలంగాణ పత్రిక) జూలై 10



యువత చదువుకునే సమయంలో డ్రగ్స్ జోలికి పోవద్దని, విద్యార్థులు మంచి మార్గంలో నడవాలని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నషా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా ధర్మపురి పోలీసుల ఆధ్వర్యంలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలన కార్యక్రమంలో భాగంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ యువత దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ తమ జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లలపై పెట్టుకున్న ఆశలు, నమ్మకాలను నిలబెట్టేలా ప్రతి విద్యార్థి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణను డ్రగ్స్ రహిత తెలంగాణగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. రాష్ట్రంలో డ్రగ్స్ దందాపై ఉక్కు పాదం మోపడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఈగల్ టీంలను ఏర్పాటు చేసిందని అన్నారు.యువతే దేశ భవిష్యత్తు అని, వారు మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉంటూ తమ లక్ష్యాలను సాధించాలని సూచించారు.ఒక్కసారి మాత్రమే తీసుకుంటే ఏమవుతుంది అనే నిర్లక్ష్య ధోరణే జీవితాన్ని నాశనం చేసే స్థాయికి తీసుకెళ్తుందని, డ్రగ్స్‌కు బానిసైన తర్వాత దాని నుంచి బయటపడటం ఎంతో కష్టమని మంత్రి హెచ్చరించారు. కళాశాలలు, విద్యాసంస్థలు లేదా పరిసర ప్రాంతాల్లో డ్రగ్స్ విక్రయం లేదా వినియోగం జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరిస్తేనే మత్తు రహిత సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అనుకోకుండా మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన డీ-అడిక్షన్ సెంటర్ల ద్వారా వైద్య చికిత్సతో పాటు కౌన్సెలింగ్ సేవలు అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు. అలాంటి వారు ఎలాంటి సంకోచం లేకుండా ప్రభుత్వ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల నిర్మూలనకు ప్రభుత్వం అనేక అవగాహన కార్యక్రమాలు చేపడుతోందన్నారు. యువతలో చైతన్యం పెంపొందించడం ద్వారా డ్రగ్స్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. కుటుంబ సభ్యులు, ఉపాధ్యాయులు,ప్రజా ప్రతినిధులు కలిసి యువతను సరైన దారిలో నడిపించాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యాలపై దృష్టి సారించి మాదకద్రవ్యాలకు పూర్తిగా దూరంగా ఉండాలని అన్నారు. ప్రతి విద్యాసంస్థలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు. స్వచ్ఛమైన, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంలో ప్రతి పౌరుడి బాధ్యత ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ డ్రగ్స్ వల్ల వ్యక్తి మాత్రమే కాదు కుటుంబం, సమాజం కూడా తీవ్రంగా నష్టపోతుందని అన్నారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు, వినియోగాన్ని అరికట్టేందుకు పోలీసు శాఖ కఠిన చర్యలు తీసుకుంటోందని తెలిపారు. డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని హామీ ఇచ్చారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు పోలీసులు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చట్టవ్యతిరేకంగా డ్రగ్స్ విక్రయించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పించారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్యం, విద్య, ఉపాధి, కుటుంబ జీవితం తీవ్రంగా దెబ్బతింటుందని వివరించారు. సమాజంలో ప్రతి ఒక్కరూ డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.డ్రగ్స్ రహిత జిల్లా నిర్మాణానికి అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం మాదకద్రవ్యాల నిర్మూలనకు సంబంధించిన పోస్టర్లు, సందేశాలు ప్రదర్శించారు. విద్యార్థులు,యువత ఉత్సాహంగా కార్యక్రమంలో పాల్గొని డ్రగ్స్‌కు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ చేతన్ నితిన్, మున్సిపల్ చైర్మన్ నాగలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగన భట్ల దినేష్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి భాస్కర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143